



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 6 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 321 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కుప్పకూలడం ఖాయం

వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి




2లో..

# గృహజ్యోతికి శ్రీకారం

**200 యూనిట్లలోపు విద్యుత్తు ఇక ఫ్రీ**
**ఫిబ్రవరి నుంచే అమలు.. మార్చి బిల్లు జీరో**
**ఒక కుటుంబానికి ఒక కనెక్షన్‌కే అమలు**
**2022-23లో 2,181 యూనిట్లలోపు ఉండాలి**
**రేషన్ కార్డుకు ఆధార్ లింక్ అయి ఉండాలి**
**తొలి విడతలో 34,59,585 మందికి అమలు**
**ఏటా సర్కారుపై రూ.4,164 కోట్ల భారం**

**హైదరాబాద్, ఫిబ్రవ రి 5 (అక్షరం న్యూస్):** ఉచిత విద్యుత్తు కావాలంటూ ప్రజా పాలనలో దరఖాస్తు సమర్పించారా!? రేషన్ కార్డుతోపాటు ఆధార్ కార్డు, యునీక్ సర్వీస్ కనెక్షన్ (యూఎస్సీ) నంబర్లు పొందుపరిచారా..? గత (2022-23) ఆర్థిక సంవత్సరం 12 నెలల కాలంలో సగటున నెలకు 200 యూనిట్లలోపు కరెంట్ వినియోగించారా..? అయితే, ఈనెల నుంచే మీకు ఉచిత విద్యుత్తు పథకం (గృహజ్యోతి) అమల్లోకి వచ్చింది. వచ్చే నెల నుంచి మీరు కరెంటు బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. ఫిబ్రవరి నెలలో వినియోగించిన కరెంటుకు మార్చి తొలి వారంలో రీడింగ్ తీసి బిల్లులు జారీ చేస్తారు కదా! గృహజ్యోతి పథకానికి అర్హులు ఎవరూ అప్పుడు కరెంటు బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. అప్పటి నుంచి వారికి జీరో బిల్లు జారీ చేస్తారు. కాకపోతే, ఉచిత విద్యుత్తు పొందే వినియోగదారులంతా తప్పనిసరిగా బకాయిలన్నీ చెల్లించేయాలి. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు హామీలను అమలు చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో గృహజ్యోతి పథకం ఒకటి. దీని కింద 200 యూనిట్లలోపు

మిగతా 2లో..



# మాకు 370 సీట్లు

**బీజేపీ సొంతంగా గెలుస్తుంది..**
**ఎన్‌డీఏకు 400 దాటుతాయ్**
**100 రోజుల్లో నా మూడోదఫా షురూ**
**ఈసారి వెయ్యేళ్లు గుర్తుండేలా పాలన**
**3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**
**దేశానికి బలమైన ప్రతిపక్షం అవసరం**
**కాంగ్రెస్ ఆ పనిచేయదు, ఇతరుల్ని చేయనివ్వదు.. ఆ పార్టీకి ఇక తాళమే**
**దశాబ్దాలు అధికారంలో ఉంది..**
**అంతేకాలం ప్రతిపక్షంలో ఉంటుంది**
**ఓబీసీలు లేరంటారేంటి?.. నేనే ఓబీసీని**
**లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోదీ**

• 2లో



## 'సుప్రీం'లో కవిత పిటిషన్ వాయిదా



• 2లో

## మేడారం జాతరకు 6వేల బస్సులు

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



• 2లో

## ఇండియా కూటమి గెలిస్తే.. రిజర్వేషన్లపై 50% పరిమితి ఎత్తేస్తాం

దేశవ్యాప్తంగా కులగణన చేపడతాం: రాహుల్



• 2లో

# తెలంగాణ నుంచి పోటీ చేయండి

**సోనియాగాంధీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి**
**ఢిల్లీలో సోనియాతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ**
**రాష్ట్రంలో గ్యారెంటీల అమలుపై వివరణ**



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియాగాంధీకి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నుంచి పోటీ చేయాలని ఇప్పటికే పీసీసీ తీర్మానం చేసిన విషయాన్ని సోనియాగాంధీ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. దీంతో సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని సోనియాగాంధీ అన్నట్లు సీఎం తెలిపారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి రాంచీ (జార?ండ్) వెళ్లిన రేవంత్.. అక్కడ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్నారు. అటునుంచి సాయంత్రం ఢిల్లీకి చేరుకొని సోనియాగాంధీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను సోనియాగాంధీకి సీఎం వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడాన్ని

మిగతా 2లో..

## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

### బాల్క సుమన్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):** చెన్నూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేయడంతో మంచిర్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ లో బాల్క సుమన్‌పై సెక్షన్లు 294బీ, 504, 506 సెక్షన్లపై కేసు నమోదు చేశారు. బాల్క సుమన్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతకుముందు బాల్క సుమన్ వ్యాఖ్యలకు నిరసనగా మంచిర్యాల కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. బాల్క సుమన్ దిష్టి బొమ్మకు చెప్పుల దండ వేసి నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. లేదంటే బాల్క సుమన్‌ను మంచిర్యాలలో తిరగనివ్వమని హెచ్చరించారు. కాగా మంచిర్యాల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## మేడారం జాతరకు రూ. 100 కోట్లు

**ములుగు, ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):** మేడారం జాతరకు రూ. 100 కోట్లు కేటాయించామని మంత్రి సీతక్క అన్నారు. కోటి మంది భక్తులొచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసకున్నామని చెప్పారు. వనదేవతలకు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జాతరకు రవాణా పరంగా అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈసారి 6 వేల ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామని చెప్పారు. గతం కంటే ఈ సారి క్యూలైన్లు పెంచామని తెలిపారు. జాతరకు దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని సీతక్క తెలిపారు. మేడారం జాతరను జాతీయ స్థాయి జాతరగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి వారం జాతర పై రివ్యూ చేస్తూ ముందుకెళ్తున్నామని అన్నారు.



## ఆర్టీసీ సిబ్బందిపై ఆగని దాడులు..

### డ్రైవర్, కండక్టర్‌కు గాయాలు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):** టీఎస్ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు యువకులు దాడి చేసి గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిన్న రాత్రి హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. ట్యాంక్ బండ్ పై ఆదివారం రోజు రాత్రి ఫరూక్ నగర్ డిపోనకు చెందిన డ్రైవర్, కండక్టర్ పై మహ్మద్ మజీద్, మహ్మద్ ఖాసీం అనే ఇద్దరు యువకులు విచక్షణారహితంగా దాడి చేశారని తెలిపారు. క్రికెట్ బ్యాట్ తో వారిని తీవ్రంగా కొట్టడంతో కండక్టర్ రమేష్ ఎడమ చేయి విరగగా.. డ్రైవర్ షేక్ అబ్దుల్ కి గాయాలయ్యాయని అన్నారు. ఈ ఘటనపై ఆర్టీసీ అధికారులు హైదరాబాద్ కమిషనరేట్ దోమల్ గూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. నిందితులిద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. అతి తక్కువ సమయంలో నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసిన పోలీసులకు సజ్జనార్ ధన్యవాదాలు తెలిపారు. పదే పదే హెచ్చరిస్తోన్న టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై ఉద్దేశ్యపూర్వకంగా కొందరు దాడులకు దిగుతుండటం దురదృష్టకరమని అన్నారు. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదని అన్నారు. గతంలో ఇలాగే ఓ యువతి సిబ్బందిపై దాడి చేస్తే పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. అయినా కొంతమంది కావాలనే ఆర్టీసీ సిబ్బందిపై దాడికి దిగుతున్నారని అన్నారు. ఇలాంటి ఘటనలు ఆర్టీసీ సిబ్బంది మానసిక ధైర్యాన్ని దెబ్బ తీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సిబ్బందిపై దాడి చేస్తే చట్టపరంగా చర్యలుంటాయని అన్నారు.



# మాకు 370 సీట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 370 సీట్లను కచ్చితంగా గెలుస్తుందని, ఎన్‌డీఏ కూటమి 400కు పైగా సీట్లను సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధీమా వ్యక్తం చేశారు. తన మూడో దఫా ప్రభుత్వంలో భారతదేశానికి వచ్చే వెయ్యేళ్లకు అవసరమైన పునాది వేసేలా చాలా పెద్ద నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. తన మూడో దఫా పాలన ఎంతో దూరంలో లేదని, 100-125 రోజుల్లో ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మోదీ సోమవారం లోక్‌సభలో మాట్లాడారు. దాదాపు 100 నిమిషాలపాటు కొనసాగిన ఆయన ప్రసంగంలో విపక్షాలను ముఖ్యంగా కాంగ్రెసను దునుమాడారు. దేశంలో ప్రతిపక్షాల దుస్థితికి కాంగ్రెస్ పార్టీనే కారణమని, కాంగ్రెస్ దుకాణానికి తాళం వేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఇండియా కూటమి గాడి తప్పిందని, ఆ కూటమి పక్షాల మధ్య ఐక్యత లేదని.. వారిపై వారికే విశ్వాసం లేనప్పుడు ప్రజలకు వారి మీద విశ్వాసం ఎలా ఉంటుందని ప్రధాని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతల ప్రసంగాలు విన్నప్పుడల్లా వారు చాలా కాలం ప్రతిపక్షంలోనే ఉంటారన్న తన విశ్వాసం మరింత బలపడిందని ఎద్దేవా చేశారు. పార్లమెంటు చివరి సమావేశాల్లో సైతం విపక్షాలు ఎటువంటి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వలేకపోయాయన్నారు. వారిని ప్రజలు కూడా అదే రకంగా ఆశీర్వదిస్తారని తెలిపారు. దశాబ్దాలపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్.. ఇకపై దశాబ్దాల పాటు ప్రతిపక్షంలో ఉండాలని నిశ్చయించుకున్నట్లుందని ఎద్దేవా చేశారు.

బలమైన ప్రతిపక్షం అవసరం

దేశానికి బలమైన, ఆరోగ్యవంతమైన ప్రతిపక్షం అవసరమని ప్రధాని మోదీ చెప్పారు. కానీ, మంచి ప్రతిపక్షంగా బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కాంగ్రెస్ కోల్పోయిందని, ఆ పార్టీ పనిచేయదు, ఇతరులను పనిచేయనివ్వదని ఆరోపించారు. పలువురు యువనేతలతోపాటు ఎంతోమంది నాయకులు ఉన్నప్పటికీ, వారు ఎక్కడ తమను మించిపోతారో అన్న భయంతో వారికి అవకాశాలు దక్కకుండా కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. ఆ పార్టీ.. రాచ కుటుంబాన్ని మించి చూడదంటూ గాంధీ కుటుంబంపై విమర్శలు సంధించారు. ఒకే ఉత్పత్తిని మాటిమాటికీ మార్కెట్‌లో ప్రవేశపెడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి మోదీ పరోక్షంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలతో యావత్ దేశం నష్టపోయిందన్నారు. కాంగ్రెస్ యూపీఏ పదేళ్ల హయాంలో చోటు చేసుకున్న అనేక అవకతవకలను తన తొలి దఫా ప్రభుత్వంలో అరికట్టామని, రెండో దఫాలో నూతన భారత్‌కు పునాది వేశామని మోదీ చెప్పారు. మూడో దఫాలో వచ్చే వెయ్యేళ్లకు అవసరమైన పటిష్ఠమైన పునాది వేస్తామని, అతిపెద్ద నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈసారి బీజేపీ 400 సీట్లను లక్ష్యంగా పెట్టుకొందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన వ్యాఖ్యలను మోదీ ప్రస్తావిస్తూ.. బీజేపీ 370 సీట్లను, ఎన్‌డీఏ 400కిపైగా సీట్లను గెల్చుకుంటుందన్నారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి విచ్చలవిడిగా ఉండేదని, తన ప్రభుత్వం దానికి అడ్డుకట్ట వేసిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఈడీ కేవలం రూ.ఐదు వేల కోట్లే స్వాధీనం చేసుకున్నదని, తమ పాలనలో రూ.లక్ష కోట్లకుపైగా స్వాధీనపరుచుకున్నామని ప్రధాని మోదీ వెల్లడించారు.

నెహ్రూపై విమర్శలు

భారతీయులు సోమరులని, తెలివితక్కువ వారని, వారికి కష్టపడే తత్వం లేదని దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బహిరంగంగా ఎర్రకోట మీది నుంచే చెప్పారని, ఇందిరాగాంధీ కూడా ఆయన కంటే భిన్నమైన నేత ఏమీ కారని మోదీ చెప్పారు. ఇది రాచకుటుంబాల మనస్తత్వమని, నెహ్రూ చేసిన తప్పులకు కశ్మీర్ ప్రజలు మూల్యం చెల్లించారని దుయ్యబట్టారు. ఒక కుటుంబం నుంచి పలువురు నాయకులుగా ఆవిర్భవించటం కుటుంబ పాలన కిందికి రాదని, ఒక కుటుంబం కేంద్రంగా ఒక పార్టీ నడవటం కుటుంబ పాలన అవుతుందని మోదీ చెప్పారు. బీజేపీలో కూడా పలువురు నేతల పిల్లలు రాజకీయాల్లో ఉండటాన్ని విపక్షాల సభ్యులు ప్రశ్నించినప్పుడు సమాధానంగా ఆయన ఈ వివరణ ఇచ్చారు. ప్రతిపక్షాలు ఓబీసీల ప్రాతినిధ్యం గురించి ప్రస్తావిస్తున్నాయని పేర్కొంటూ, వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఓబీసీలు ఎంతమంది ఉన్నారని అడుగుతారేగానీ, అతిపెద్ద ఓబీసీని చూడరేమిటి? అంటూ ప్రధానినైన తానే స్వయంగా ఓబీసీనని పరోక్షంగా చెప్పుకొన్నారు. నెహ్రూ, ఇందిరలను మోదీ విమర్శించిన సమయంలో కాంగ్రెస్ సభ్యులు ప్రధాని ప్రసంగానికి అడ్డు తగిలారు.

4 కోట్ల ఇళ్లు నిర్మించాం

పేదల కోసం తాము నాలుగు కోట్ల ఇళ్లు కట్టించామని, ఈ పని చేయటానికి కాంగ్రెస్‌కు వందేళ్లు పట్టేదని మోదీ విమర్శించారు. కొవిడ్ చెలరేగినప్పటికీ ద్రవ్యోల్బణాన్ని అరికట్టగలిగిందని చెప్పారు. తన హయాంలో భారత్ ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో 11వ స్థానం నుంచి 5వ స్థానానికి చేరుకుందని, తాను మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, భారత్ మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారుతుందని పేర్కొన్నారు. తన హయాంలో దేశం డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారిందని.. స్టార్ట్‌పలు, డిజిటల్ సంస్థలు, యునికార్న్‌లు, గిగ్ ఆర్థిక వ్యవస్థ.. నూతన భారతదేశంలో ఇవన్నీ కొత్త పదజాలంగా మారాయని చెప్పారు. దేశంలో మహిళలకు ఉపాధి పెరిగిందని, ఒలింపిక్స్ నుంచి సశస్త్రబల్, పార్లమెంటు వరకు మహిళా సాధికారికత వెల్లివిరుస్తోందని ప్రధాని చెప్పారు. గతంతో పోలిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయని అన్నారు. ప్రపంచాన్ని భారతదేశం ప్రభావితం చేస్తోందని, జీ-20 అందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు.

## 'సుప్రీం'లో కవిత పిటిషన్

# వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ సమన్లు ఇవ్వడంపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. వాదప్రతివాదనల అనంతరం విచారణను ఈ నెల 16కు వాయిదా వేస్తున్నట్టు న్యాయస్థానం ప్రకటించింది. ఈ కేసులో ఈడీ తనను అకారణంగా గంటల తరబడి విచారించడం సరైనది కాదంటూ కవిత సుప్రీంను ఆశ్రయించారు. ఇటువంటి అభ్యంతరాలే గతంలోనూ పలువురు లేవనెత్తడంతో అన్నింటినీ కలిపి ఒకేసారి విచారించాలని ధర్మాసనం నిర్ణయించింది. గత విచారణలో నళినీచిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో కవిత కేసును సుప్రీంకోర్టు జతపరిచి విచారించింది. సోమవారం దీనిపై తుది విచారణ చేపట్టాలని కవిత తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోరారు. స్పందించిన న్యాయస్థానం వేర్వేరు కేసుల్లో గతంలో ఇచ్చిన తీర్పులను, ఉత్తర్వులను పరిశీలించాల్సి ఉన్నదని పేర్కొన్నది. మరోవైపు, ఈడీ తరపు న్యాయవాది మాట్లాడుతూ కవిత సమన్లు తీసుకోవడం లేదని, విచారణకు రావడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సమన్లు జారీచేయబోమని గత విచారణలో ఈడీ చెప్పిన విషయాన్ని కపిల్ సిబల్ గుర్తు చేయడంతో, అది ఒక్కసారికే పరిమితమని ఈడీ న్యాయవాది స్పష్టం చేశారు. అసలు ఈడీ నోటీసులే చట్టవిరుద్ధమని కపిల్ సిబల్ వాదించడంతో అన్ని విషయాలను 16న విచారణలో పరిశీలిస్తామని కోర్టు తెలిపింది.

## ఇండియా కూటమి గెలిస్తే.. రిజర్వేషన్లపై 50% పరిమితి ఎత్తేస్తాం

రాంచీ, ఫిబ్రవరి 5: లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తే.. కేంద్రంలో ఏర్పాటయ్యే ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన నిర్వహిస్తుందని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. దళితులు, ఆదివాసీల రిజర్వేషన్లను తగ్గించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆయన చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఝార?ండ్ రాజధాని రాంచీలో కొనసాగుతోంది. మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన ఝార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ను రాహుల్ సోమవారం పరామర్శించారు. అనంతరం రాంచీలోని షహీద్ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడారు. ఝార?ండ్ ముఖ్యమంత్రి గిరిజనుడు కావడం వల్లే జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు బీజేపీ ప్రయత్నించిందని మండిపడ్డారు. 'ప్రజాస్వామ్యంపైనా, రాజ్యాంగంపైనా బీజేపీ దాడి చేస్తోంది. ప్రజల గొంతు నొక్కేస్తోంది. ఇండియా కూటమి అలా జరగనివ్వదు. ఝార?ండ్ ప్రభుత్వాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, జేఎంఎం నిలబడ్డాయి. ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాలన్నింటిలోనూ వారు(బీజేపీ) ధనబలాన్ని, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారు' అని రాహుల్ మండిపడ్డారు. కాగా, ప్రజల్ని ఓట్లు అడిగే సందర్భంలో తాను ఓబీసీనని చెప్పే ప్రధాని మోదీ.. కులగణన డిమాండ్ రావడంతో 'రెండే కులాలున్నాయి.. ధనిక, పేద' అంటున్నారని విమర్శించారు. దళితులు, గిరిజనులు, ఓబీసీల హక్కుల విషయానికి వచ్చేసరికి కులాలు లేవని ప్రధాని అంటున్నారని రాహుల్ మండిపడ్డారు

# గృహజ్యోతికి శ్రీకారం

వినియోగదారులకు కరెంట్‌ను ఉచితంగా అందిస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు హామీల అమలుకు ఇటీవల దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. వివిధ పథకాల అమలుకు 1,09,01,255 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో రేషన్ కార్డు/ ఆధార్ కార్డులు కలిగిన వారి దరఖాస్తులు 64,57,891. వారిలోనూ గృహవిద్యుత్తు సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్నవారు 34,59,585 మంది ఉన్నట్లు గుర్తించారు. తాజాగా ఆదివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో పథకం అమలుకు సర్కారు ఆమోద ముద్ర వేసింది. పథకం అమలుకు ఏటా రూ.4,164 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. మరోవైపు, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ల వరకూ ఇప్పటికే ఉచిత విద్యుత్తును అందిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా, వారిని కూడా గృహజ్యోతి పథకంలో కలిపేస్తారు. అంటే, వారికి కూడా ఇకనుంచి 200 యూనిట్ల దాకా ఉచితంగా విద్యుత్ అందించనున్నారు. ఇక, వీరికి సంబంధించి రూ.222.60 కోట్ల బకాయిలు ఉండగా.. వాటిని ఏకకాలంలో డిస్కమ్‌లకు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతే నా.. ప్రతి నెల 20లోపు గృహజ్యోతి వినియోగదారుల వివరాలను డిస్కమ్‌లు ప్రభుత్వానికి అందించాలి. సంబంధిత చెల్లింపులను ఆ తదుపరి నెల ప్రభుత్వం చేస్తుంది.

పథకం అమలుకు మార్గదర్శకాలు ఇలా..

200 యూనిట్లలోపు వినియోగించే గృహ విద్యుత్తు వినియోగదారులు అర్హులు.

ఒక కుటుంబంలో ఒక్క కనెక్షన్‌కే పథకం అమలు

రేషన్ కార్డుకు ఆధార్ కార్డును తప్పనిసరిగా అనుసంధానం(లింక్) చేసుకుని ఉండాలి.

ప్రజా పాలన దరఖాస్తులో యునీక్ సర్వీస్ కనెక్షన్ (యూఎస్‌సీ) నంబర్‌ను పొందుపరిచి ఉండాలి.

డిస్కమ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ కనెక్షన్‌పై పేరు మార్పిడి చేయరాదు. ఏ వినియోగదారుడి పేరు ఉంటుందో అతడి పేరుతోనే బిల్లు జారీ అవుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వినియోగం ఆధారంగా అర్హులను నిర్ణయిస్తారు. అప్పట్లో వార్షిక వినియోగం 2160 యూనిట్లు ఉందని అనుకుందాం. దానికి 10 శాతం అదనంగా కలుపుతారు. అప్పుడు వార్షిక వినియోగం 2,376 యూనిట్లు అవుతుంది. దానిని 12తో భాగించి నెల సగటు తీస్తారు. ఇలా చేసినప్పుడు నెలకు సగటున 198 యూనిట్లు వస్తుంది. వారికి ఉచిత విద్యుత్తును అమలు చేస్తారు. అంటే, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2,181 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించినవారే ఇప్పుడు ఈ పథకానికి అర్హులు అవుతారు. దీనికితోడు, బిల్లు జారీ సమయంలో కూడా వారు ఆ నెలకు 200లోపు విద్యుత్తును వినియోగించి ఉండాలి. పథకంలో చేరిన తర్వాత బకాయిలు చెల్లించకపోతే గృహజ్యోతిని అమలు చేయరు.

ఈనెల 15లోగా వివరాలన్నీ సేకరించాలి

రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగిస్తున్న గృహజ్యోతి లబ్ధిదారుల నుంచి ఆధార్ కార్డుతోపాటు రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డులు) వివరాల సేకరణ ప్రక్రియను ఈనెల 15లోగా పూర్తి చేయాలని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ అధికారులను ఆదేశించారు. పథకం అమలుపై సోమవారం ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దరఖాస్తులను పరిశీలించడంతోపాటు వారి ఆధార్, ఆహార భద్రత కార్డులను సేకరించాలని నిర్దేశించారు. ప్రతి కనెక్షన్‌కు ఫోన్ నంబర్‌ను నవీకరించాలని చెప్పారు. యజమాని పేరును కనెక్షన్ నుంచి తొలగించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వివరాల సేకరణ ఐచ్ఛికమేనని, 200 యూనిట్లలోపు కరెంట్ వినియోగించే వారు ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టకపోయినా... వారి ఆధార్, ఆహార భద్రత కార్డుల వివరాలు తీసుకోవాలని సూచించారు.

# తెలంగాణ నుంచి పోటీ చేయండి

అమలుచేశామని వివరించారు. రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కువ సీట్లు సాధించాలని ప్రయత్నిస్తున్నామని, సీట్ల ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, కసరత్తు చేసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్టు వివరించారు.

ఎంపీ సీట్లపై కసరత్తు

ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి సోనియాగాంధీని పోటీలో దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. అందుకే సీఎం, డిప్యూటీ సీఎం స్వయంగా ఢిల్లీకి వెళ్లి సోనియాను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అయితే, ఖమ్మం నుంచి సోనియాగాంధీ పోటీచేయని పక్షంలో ఎంపీ టికెట్ తనకు ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భార్య నందిని డిమాండ్ చేసిన విషయం తెలిసింది. సోనియాగాంధీ అభిప్రాయం తెలిసితన తర్వాతే తన ప్రయత్నాలను ముమ్మరం చేయాలని భట్టి భావిస్తున్నారు. గాంధీభవన్‌లో మంగళవారం సాయంత్రం ఎంపీ టికెట్ల అశావహులపై పీసీసీ ఎన్నికల కమిటీ సమావేశం కానున్న నేపథ్యంలో సోనియాగాంధీతో వీరి సమావేశం ప్రాధాన్యం సంతరించుకొన్నది. ఎంపీ టికెట్ల అశావహులు, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీల ఎన్నిక, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలతోపాటు ఈ నెల 8 నుంచి ప్రారంభంకానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలు తదితర అంశాలు ఈ సందర్భంగా సోనియాగాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి వివరించినట్టు పార్టీ వర్గాల సమాచారం.

నీతీఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరితో భేటీ

కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన గ్రాంటు రూ.1,800 కోట్లు వెంటనే విడుదలయ్యేలా చూడాలని నీతీఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో సోమవారం సుమన్‌ను కలిసి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇప్పించాలని కోరారు. ప్రపంచబ్యాంకు ఎయిడ్ విడుదలకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాగు నీటి సరఫరాకు అవసరమైన నిధులతో పాటుతమ ప్రభుత్వం వైద్య,ఆరోగ్య, విద్యా రంగాల్లో తీసుకురానున్న సంస్కరణలకు సహకరించాలని సీఎం కోరినటు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం ఢిల్లీకి వెళ్లారు. జార?ండ్ రాజధాని రాంచీలో జరుగుతున్న భారత్ జోడో న్యాయయాత్రలో పాల్గొనేందుకు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ప్రత్యేక విమానంలో రాంచీకి వెళ్లారు. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతపై ఢిల్లీలో పార్టీ పెద్దలతో చర్చించనున్నట్టు తెలిసింది. వీరు తిరిగి మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు.

# మేడారం జాతరకు 6వేల బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పకడ్బందీ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) చేస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులను తరలించేందుకు 6 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

మేడారం జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగుతుండగా.. భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపుతున్నట్లు తెలిపింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను టీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి సోమవారం రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు.

తాడ్వాయిలోని టికెట్ ఇష్యుయింగ్ కౌంటర్లు, కామారంలో మూడు బస్సుల పార్కింగ్ పాయింట్లు, మేడారంలో 55 ఎకరాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్, బేస్ క్యాంప్, 48 క్యూ రెయిలింగ్స్‌ను మంత్రులు పరిశీలించారు. అనంతరం మేడారంలోని హరిత హొటల్‌లో టీఎస్‌ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సమ్మక్క, సారక్కలకు దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. వారంతా నిలువెత్తు బంగారాన్ని సమ్పరించుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క మాట్లాడుతూ%ఔ% మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతరకు మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఆ మేరకు చర్యలు తీసుకోవాలని వారు నిర్దేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 14.50 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ బృందాన్ని ఈ సందర్భంగా మంత్రులు అభినందించారు.

ఈ నెల 16న మేడారంలో టీఎస్‌ఆర్టీసీ బేస్ క్యాంప్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మేడారం జాతరలో దాదాపు 14 వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని, వారికి వసతి, భోజనం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. మేడారం జాతరను టీఎస్‌ఆర్టీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

ఈ జాతరకు 30 లక్షల మంది భక్తులు వస్తారని టీఎస్‌ఆర్టీసీ అంచనా వేస్తోందని, రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు. సాధారణంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను గుర్తించామని చెప్పారు. ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# హత్యా? ఆత్మహత్యా?

**అనేదానిపై సస్పెన్స్.. ఫోరెన్సిక్ నివేదిక వస్తేనే దర్యాప్తు ముందుకు**

**ఆటోడ్రైవర్ జోక్యమే ప్రాణాలు తీసిందా?**

**తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు**

**వార్డెన్, ఆటోడ్రైవర్ సహా.. ఆరుగురిపై అనుమానాలు**

**పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం.. బాలికల ఒంటిపై గాయాల్లేవు: పోలీసులు**

నల్లగొండ/భువనగిరి టౌన్, ఫిబ్రవరి 5: భువనగిరి ఎస్సీ హాస్టల్ విద్యార్థినుల అనుమానాస్పద మృతిపై ఇంకా మిస్టరీ వీడలేదు. విద్యార్థునిలిద్దరిది హత్యా? ఆత్మహత్యా? అనేది ఇంకా తేలలేదు. బాలికల పోస్టుమార్టం సమయంలో తీసిన నమూనాలు, వారి సూసైడ్ నోట్‌గా చెబుతున్న లేఖలకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదిక వస్తేగానీ, ఏమీ చెప్పలేమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చాకే దర్యాప్తు ముందుకు సాగుతుందంటున్నారు. అయితే.. హాస్టల్ నిర్వహణలో లోపాలు.. ఆటోడ్రైవర్ మితిమీరిన జోక్యంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం రాత్రి విద్యార్థినులిద్దరూ విగతజీవులుగా కనిపించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే..! వారి తల్లిదండ్రులు పోలీసులకు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదుల్లో.. ఆ మరణాలపై అనుమానాలున్నాయని, వాటిని ఆత్మహత్యలుగా చూడవద్దని కోరారు. విద్యార్థినులు రాసినట్లుగా చెబుతున్న సూసైడ్ నోట్‌పైనా అనుమానాలను వ్యక్తం చేశారు. దాంతో.. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోడ్రైవర్ జోక్యమే కారణమా?

ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఆటోడ్రైవర్ అతి జోక్యం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తల్లిదండ్రులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కూడా ఆటోడ్రైవర్ జోక్యం వల్ల ఓ సిబ్బంది బదిలీ కూడా జరిగిందని పేర్కొన్నారు. సదరు ఆటోడ్రైవర్ కూరగాయల సరఫరా మొదలు.. విద్యార్థినులను స్కూలుకు, పలు సందర్భాల్లో షాపింగ్‌కు తీసుకెళ్లడం, ఉద్యోగులు, సిబ్బందిని తరలించడం.. ఇలా హాస్టల్ విషయంలో అన్నీ తానై చూసుకునేవాడనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో విద్యార్థినులతో ఆటోడ్రైవర్ తరచూ గొడవ పడేవాడని, అతనిపై ఫిర్యాదు చేసినా.. అధికారులు చర్యలు తీసుకునేవారు కాదని తెలుస్తోంది. ఆటో డ్రైవర్‌తోపాటు.. వార్డెన్, ట్యూటర్, పీఈటీ, వంటమనిషి, నైట్ వాచ్‌మన్.. ఇలా సిబ్బందిని విచారిస్తున్నట్లు పోలీసులు వివరించారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక మేరకు చనిపోయిన బాలికల ఒంటిపై గాయాలు లేవని చెప్పారు. ఈ ఘటన జరిగాక.. హాస్టల్‌లోని వందమందికి పైగా విద్యార్థినులు తమ ఇళ్లకు వెళ్లిపోయారు. అదే భవన సముదాయంలో ఉన్న బీసీ హాస్టల్‌లోని విద్యార్థినులు కూడా ఖాళీ చేయడంతో.. ప్రస్తుతం ఆ ప్రాంగణమంతా బోసిపోయి కనిపిస్తోంది. విద్యార్థినుల అనుమానస్పద మృతిపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేయాలని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీపరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వారు విద్యార్థినుల హాస్టల్ గదిని పరిశీలించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కుప్పకూలడం ఖాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలో సోమవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, ఏపీకి కాంగ్రెస్ విలన్ గా మారిందని అశాస్త్రీయంగా రాష్ట్రాన్ని విభజించిందని ధ్వజమెత్తారు ఇప్పటికే ఎపిలో కనుమరుగైన కాంగ్రెస్ పార్టీ దేశంలో సైతం కనిపించకుండా పోనుందని హాట్ కామెంట్స్ చేశారు. ఏపీలో ఆ పార్టీకి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని ధ్వజమెత్తారు.2029 లో కూడా తాను ఎంపీగా ఉంటానని. అప్పుడు కాంగ్రెస్ కు ఒక్క ఎంపీ కూడా ఉండరన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవుతుందన్నారు. కుటుంబాలను చీల్చడం కాంగ్రెస్ కు అలవాటు అని మండిపడ్డారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించారని ఈ విషయాన్ని చరిత్ర మరువదన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కంటితుడుపు హామీ ఇచ్చిందని, . ఏపీ కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.


## సగటు ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపం: సీఎం

హైదరాబాద్,: సగటు ఆడబిడ్డ రూపు రేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా ఉండాలని, రాచరికపు పోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నంగా ఉండాలన్నది ప్రజల ఆకాంక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒక జాతి అస్తిత్వానికి చిరునామా.. ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమేనని, దానిని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతోనే 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎసకు బదులుగా.. ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అనే అక్షరాలు ఉంటే బాగుంటుందన్న ఉద్దేశంతోనే మార్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన వెల్లడించారు. కాగా, రూ.500 కే గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్తు ఉచితం పథకాల అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మహిళా కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్‌లో సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వానికి అనుకూలంగా మహిళా నినాదాలు చేశారు.

# నేడు క్యాతనపల్లి చైర్మన్ కళ,వైస్ చైర్మన్ సాగర్‌లపై అవిశ్వాసం

- కాకినాడలో 9 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు క్యాంపు
- హైదరాబాదులో 8 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు క్యాంపు
- ఆర్కేపీలో 5 బిఆర్ఎస్ కౌన్సిలర్ల నిఘా నేత్రాలు
- 15 మంది కౌన్సిలర్లు ఉంటేనే బిఆర్ఎస్ అవిశ్వాసం నెగ్గుతుంది
- 13 మంది టిఆర్ఎస్ కౌన్సిలర్లు మాత్రమే లెక్కల్లోకి
- బిఆర్ఎస్ కు చెందిన మరో 5 కౌన్సిలర్లు నేడు లేదా రేపు కాంగ్రెస్ లోకి
- బిఆర్ఎస్ అవిశ్వాసం వీగిపోయి కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఎక్కువ





**మంచిర్యాల బ్యూరో/రామకృష్ణాపూర్,ఫిబ్రవరి5,(అక్షరం న్యూస్):**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జంగం కల వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి లపై కౌన్సిలర్లు దాఖలు చేసిన అవిశ్వాస తీర్మానం మంగళవారం స్థానిక క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆఫీసులో జరుగుతుంది.ఆ క్రమంలో చూస్తే..రాజకీయ ఎత్తుగడలతో ఒకరిపై ఒకరు పోటీ పడుతూ సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లు తోటి చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం కోరుతూ గత నెలలో జిల్లా కలెక్టర్కు అవిశ్వాస తీర్మానం కోసం దరఖాస్తు చేసిన సంగతి అందరికీ తెలిసిందే.ఆ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వెంటనే స్పందించి ఈనెల 6న పట్టణ మున్సిపాలిటీ ఆఫీసులో అవిశ్వాసం ప్రవేశపెడుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు.ముఖ్యంగా పట్టణ మున్సిపాలిటీలో 22 మంది కౌన్సిలర్లు ఉండగా 17 మంది కౌన్సిలర్లతో సంతకాలు తీసుకొని అవిశ్వాసానికి తెరదించారు.గత నెల నుంచి ఇప్పటివరకు అవిశ్వాస తీర్మానంపై విజయం సాధించడానికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల ఆధ్వర్యంలో రాజకీయ ఎత్తుగడలకు పై ఎత్తుగడలు వేస్తూ అవిశ్వాస తీర్మానంలో ఒక పార్టీపై మరొక పార్టీ గెలవాలని కుట్రలు చేస్తూ విశ్వ ప్రయత్నాలు ఇప్పటికీ సాగుతున్నాయి.అలాగే అవిశ్వాస తీర్మానానికి తేదీ ప్రకటించిన సమయంలో చైర్మన్ జంగం కల వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి దాదాపు తొమ్మిది మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.దాంతో అవిశ్వాస తీర్మానంలో 17మంది కౌన్సిలర్ల సంతకాలలో వాళ్ల యొక్క సంఖ్య బలం తగ్గింది.ఆ నేపద్యంలో అవిశ్వాసానికి దిగిన బిఆర్ఎస్ పార్టీకి 13 మంది కౌన్సిలర్లు మాత్రమే ప్రస్తుతం ఉన్నారు.ఈ సమయంలో బిఆర్ఎస్కు దిక్కుతోచని పరిస్థితులు ఇంకా గడ్డుకాలం ఏర్పడిందని చెప్పడంలో అసలు సందేహం లేదు.అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన 9 మంది కౌన్సిలర్లు ప్రస్తుతం కాకినాడ క్యాంపులో ఉన్నారు.అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు హైదరాబాదు క్యాంపులో ఉన్నట్టు తెలుస్తుంది. అంతేకాకుండా టిఆర్ఎస్ పార్టీకి చెందిన మరో ఐదుగురు కౌన్సిలర్లు రామకృష్ణాపూర్ లో ఉన్నట్లు అర్థమవుతుంది.ప్రధానంగా అవిశ్వాసం నెగ్గాలంటే 1/3 లెక్క ప్రకారం 15 మంది కౌన్సిలర్లు తప్పకుండా అవిశ్వాస తీర్మానానికి రేపు జరగబోయే సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుంది.అయితే అవిశ్వాస తీర్మానం కోసం ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్కు 13 మంది కౌన్సిలర్లు మాత్రమే ఉంటున్నారు.దీంతో ఈ పార్టీ కౌన్సిలర్లు నాయకులకు దిక్కుతోచని పరిస్థితులు అర్థం కాని ఉపయోగం లేని ఫలితం లేని ప్రయత్నాలు ఏర్పడినట్లు అర్థమవుతుంది.అంతేకాకుండా క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ వైస్ చైర్మన్ లపై రేపు అవిశ్వాస తీర్మానం 100 శాతం విగిపోతున్నట్లు తెలుస్తుంది.ఆ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ విజయం సాధించి జెండా ఎగరవేయబోతున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలుపుతున్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ పార్టీకి చెందిన 13 మంది కౌన్సిలర్లలో ఇంకా 5గురు కౌన్సిలర్లు కూడా నేడు లేదా రేపు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు విశ్వాసనీయంగా తెలిసింది.అలాగే చైర్మన్ వైస్ చైర్మన్ లపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సక్సెస్ కాకుండా ఉండేందుకు అది పూర్తిగా వీగిపోయే విధంగా తిరిగి కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ జంగం కల వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి లు మాత్రమే ఉండాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన రామకృష్ణాపూర్ నాయకులు పల్లె రాజు గోపతి రాజయ్య మహంకాళి శ్రీనివాస్ నీలం శ్రీనివాస్ గౌడ్ కొల్లూరు కళ్యాణ్ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్లు ఎమ్మెల్యే పి ఆర్ ఓ శ్రీనివాస్ లు ఆ విషయమై రాజకీయ ఎత్తుగడలకు పై ఎత్తుగడలు వేస్తూ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా కూడా క్యాతనపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేయలని ప్రజల కష్టాలు ఇబ్బందులు తొలగించాలని కౌన్సిలర్లకు ఓట్లు వేసి గెలిపిస్తే అడ్డదారిలో సంపాదించుకోవడానికి ప్రజలను మోసం చేయడానికి సమయం అంతా వృధా చేస్తూ షికార్లు చేస్తున్న టైం పాస్ తో అడ్డదారిలో లక్షలు సంపాదించడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్న స్థానిక నాయకులు కౌన్సిలర్ల పనితీరుపై పట్టణ మున్సిపాలిటీ పౌరులు విజ్ఞానవంతులు మేధావులు సింగరేణి కార్మికులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమదైన శైలిలో తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -05 అక్షరం న్యూస్**



ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ పెద్దపల్లి ఆర్డీవో సి.హెచ్. మధుమోహన్ తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ నివాసి జి. చంద్రమౌళి వారసత్వంగా తన తండ్రి నుండి వచ్చిన భూమిని ధరణిలో నమోదు చేయుటకు కోరుతూ దరఖాస్తు సమర్పించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామ నివాసి చొప్పరి లక్ష్మి తనకు లొంక కాసారం శివారు సర్వే నంబర్ 80 లో రెండు ఎకరాలు ఉన్నదని, ధరణిలో భూమి వివరాలు నమోదు చేసి, రైతుబంధు సొమ్ము జమ చేయుటకు కోరుతూ దరఖాస్తు చేయగా, రామగిరి మండలం తహసిల్దార్ కు రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రామగుండం మండలం పీ.కే. రామయ్య కాలనీ నివాసి చెలికాని సంధ్య తన ఇంటికి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయమని సంభందిత శాఖ ఏ.ఈ.ని కోరడం జరిగిందని, 70 మీటర్ల దూరంలో కరెంటు పోల్ ఉన్నదని, రెండు కరెంట్ పోల్స్ వేయాల్సి ఉంటుందని తెలిపి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయలేదని, తన ఇంటికి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేసుకోగా, ఎన్.పి.డి.సి.ఎల్. - ఎస్.ఈకు రాస్తూ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న నర్సింగ్ విదేశీ ఉద్యోగ నియామకాలపై అవగాహన

### జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -05 అక్షరం న్యూస్**

జర్మనీలో నర్సింగ్ విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి టామ్ కాం ద్వారా ఫిబ్రవరి 7న ఉదయం 10-30 గంటలకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ( టామ్ కాం) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. 22 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న బి.ఎస్సీ అర్హత గల నర్సింగ్ గ్రాడ్యుయేట్లు, జి.ఎన్.ఎం. డిప్లొమా హోల్డర్లు జర్మన్ భాషా తరగతులలో చేరడానికి ఈ అవగాహన కార్యక్రమం ఎంపిక ప్రక్రియకు హాజరు కావచ్చునని, ఎలాంటి ముందస్తు పని అనుభవం లేని ఫ్రెషర్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.జర్మన్ భాషపై నివాస శిక్షణ, జర్మనీలో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు టామ్ కాం ద్వారా ఎంపిక చేయబడిన అభ్యర్థులకు హైదరాబాద్‌లో అందించబడతాయని, విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులకు నెలవారీ 1.9 నుండి 2.5 లక్షల వరకు ఇతర అలవెన్సులు, కుటుంబ వీసాలు అందించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల నర్సింగ్ అభ్యర్థులు సెల్ నంబర్ 9908830438 నందు సంప్రదించాలని, లేదా టామ్ కాం యాప్‌తో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం www.tomcom.telangana.gov.in వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# బాలిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

### దోషులను కఠినంగా శిక్షించాలి



**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం /ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్**
భువనగిరి హాస్టల్లో మరణించిన బుధరావుపేట గ్రామానికి చెందిన బాలిక మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది..ఈ మరణాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి.స్థానిక జిల్లా మంత్రులు స్పందించి తక్షణమే వారి కుటుంబాలను ఆదుకొని న్యాయం చేయాలి.చనిపోయిన బాలికల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల ఎక్స్రేషియా, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. భువనగిరిలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ నందు 10వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు నిన్నటిరోజున హాస్టల్ గది నందు ఉరి వేసుకొని మరణించగా, వారి మృతి పట్ల మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరణించిన ఈ ఇద్దరు బాలికలు పూర్వపు వరంగల్ జిల్లాలోని బలహీన వర్గాలకు చెందిన నిరుపేద వారు... అందులో ఒకరు నర్సంపేట నియోజకవర్గం, ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన లి"కోడి భవ్య"లి అదేవిధంగా ఘన్ పూర్ నియోజవర్గానికి చెందిన మరొక బాలిక...ప్రభుత్వ నిర్లక్ష్యం, హాస్టల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే తమ పిల్లలు మరణించారని బాధిత తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.బంధువుల అభిప్రాయం మేరకు ఈ రెండు కూడా ప్రభుత్వ హత్యలే.. ఈ మరణాలకు ప్రభుత్వమే పూర్తి భాద్యత వహించాలి. ఒకే హాస్టల్ గదిలో ఇద్దరు బాలికలు ఉరి వేసుకొని మరణించడం, తల్లిదండ్రులు అనుమతి లేకుండా శవాలను మార్చురీకి తరలించడం, సంఘటనా స్థలాన్ని పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి తీసుకోవడం, ఆందోళన చేసినవారిపై దురుసుగా ప్రవర్తించి లాఠీఛార్జ్ చేయడం, ఇప్పటివరకు స్పష్టమైన కేసు నమోదు చేయకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.చనిపోయిన బాధితుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోని, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.వీటితో పాటు ఒక్కో కుటుంబానికి 10 లక్షల ఎక్స్రేషియాను అధికారికంగా ప్రకటించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. పూర్వపు వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులైన వారు ఈ ఘటనపై స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని ఒప్పించి, నిరుపేదలైన ఈ రెండు కుటుంబాలకు తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. అనంతరం మృతురాలి భౌతికకాయం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది.ఈ పరమర్శలో మాజీ ఎమ్మెల్యే తో పాటు ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్, ఎంపిటిసి, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుకు మార్చ్ 31 వరకు గడువు పొడిగింపు

### జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -05 అక్షరం న్యూస్**
2023-24 సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు వివిధ జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలలో చదువుతున్న మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకొనుటకు మార్చ్ 31 వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో ఫ్రెష్, రెన్యువల్ ధరఖాస్తులను ఆన్ లైన్ లో మైనారిటీ విద్యార్థులు నమోదు చేసుకోవాలని, ధరఖాస్తుతోపాటు అవసరమగు డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేసి, కళాశాలలో ఇవ్వాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మేము ఉద్యమకారులం.. మాకే నోటీసులా

### బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ దార్ల రమాదేవి ఆగ్రహం.



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్/**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో పార్టీకి కట్టుబడి ఉన్న మాకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం ఏమిటని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,కౌన్సిలర్ దార్ల రమాదేవి బిఆర్ఎస్ పట్టణ కమిటీపై మండిపడ్డారు.ఈ సందర్భంగా దార్ల రమాదేవి మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గుంటి రజనిపై అవిశ్వాసం వీగిపోవడానికి మేము మద్దతు ఇచ్చినందుకు మాపై ప్రజల విశ్వాసం కోల్పోయారని అందుకే అవిశ్వాసానికి మద్దతు ఇచ్చామని అందుకు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్‌పత్రికల్లో షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు పత్రికా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈనెల 2న నర్సంపేట మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు కొందరు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలుపకుండా అవిశ్వాస తీర్మానాన్ని నాగెల్లి వెంకటనారాయణకు తెలిసినా కూడా అప్పుడు అవిశ్వాస తీర్మానాన్ని పెట్టిన వారికి షోకాజ్ నోటీసుఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.మేము పార్టీ వెంట ఉన్నందుకు మాకు షోకాజ్ నోటీసు ఇవ్వడం ఏంటి? ఇందుకేనా తెలంగాణ ఉద్యమం కోసం నా ప్రాణాన్నిపణంగా పెట్టి ఉద్యమం చేసింది. ఎవరి స్వార్థం కోసం పార్టీని అబాసుపాలు చేస్తున్నారన్నారని రమాదేవి ఆరోపించారు.

## గౌవ్ చేలో అభియాన్ పల్లెకు పోదాం మోడీ పథకాలను ప్రజలకు వివరిద్దాం



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్ /**
నియోజకవర్గ కన్వీనర్ వడ్డపల్లి నరసింహారావు అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వరరావు ,డా,, వన్నాల వెంకటరమణ ,తిలోక్ డా,, కంభంపాటి ప్రతాప్ డాక్టర్,, గోగుల రానా ప్రతాప్ హాజరు అయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గ్రామస్థాయిలో పథకాల ప్రజలకు వివరించి వారికి అందుతున్నాయా లేదా ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి అందుతున్నాయో లేదో తెలుసుకుని వారికి వివరించి ప్రతి బూతులో ఒక ప్రవాసి వెళ్లి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి మహిళలు, యువకులు, పేదలు, రైతులు, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు పెద్దిపీటతో అనేక సంక్షేమ ఫలాలు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు, యువమోర్చా నాయకులు సీనియర్ నాయకులు బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజల భద్రత కోసమే కార్డాన్ అండ్ సెర్చ్ సీఐ రామలింగ రెడ్డి





**నేరేడుచర్ల ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):**
సంఘ విద్రోహక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా జీవనాన్ని ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు రక్షణ కల్పించడమే కార్డాన్ అండ్ సెర్చ్ ముఖ్య ఉద్దేశ్యమని హుజూర్ నగర్ సి ఐ రామలింగ రెడ్డి చెప్పారు.నేరెడుచర్ల పోలీస్ వారి ఆధ్వర్యం లో సోమవారం తెల్లవారు జామున 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు రెండు గంటల పాటు పెంచికల్ దీన్నె గ్రామం లో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు ఊర్లో కి వస్తే సమాచారం ఇవ్వాలని చెప్పారు. కార్డాన్ అండ్ సెర్చ్ ద్వారా ప్రజలలో భద్రతా భావం పెరుగుతుందని చెప్పారు. గ్రామం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ పూర్తి అప్రమత్తంగా ఉంటూ నిరంతర నిఘా, పెట్రోలింగ్ వాహనాలతో పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు.కార్డాన్ అండ్ సెర్చ్ లో సరైన పత్రాలు లేని 73 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేసి, సరైన పత్రాలు వాహన యజమాని ఇచ్చిన తర్వాత ఎంక్వైరీ చేసి, పెండింగ్ చల్లన్ కట్టించి వాహనాన్ని ఇవ్వడం జరిగింది. కార్డాన్ సెర్చ్ లో సీఐ గారితో పాటు , ఐదుగురు ఎస్.ఐ.లు, ఇద్దరు ఏ.ఎస్.ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్, 20.మంది కానిస్టేబుల్స్, హొంగార్డు లు పాల్గొన్నారు, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు.


## కుంకుమేశ్వర ఆలయంలో వెండి తొడుగు బహుకరించిన కౌన్సిలర్ దామర మొగిలి.





**హనుమకొండ, పరకాల, ఫిబ్రవరి 05, అక్షరం న్యూస్.**
పరకాల పట్టణ ఆరో వార్డు కౌన్సిలర్ దామర మొగిలి తన 31వ పెళ్లి రోజు దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రముఖ కుంకుమేశ్వర ఆలయంలో సోమవారం రోజు స్వామివారికి వెండి తోడుగును బహుకరించారు. పెళ్లిరోజు సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు సంపత్ శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారికి వెండి తొడుగు అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ దామర మొగిలి మాట్లాడుతూ పరకాల పట్టణ ప్రముఖ శైవ క్షేత్రంగా విరిజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వరాలయం ఎంతో ప్రాముఖ్యత గల ఆలయానికి తన వంతుగా స్వామివారికి వెండి తొడుగు బహుకరించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామర మొగిలి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విలేకరిగా అవార్డు అందుకున్న జబ్బార్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్**
కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు ఉత్తమ విలేఖరిగా అవార్డు అందుకున్నారు. గోదావరిఖనిలో ప్రముఖ డాన్స్ మాస్టర్ దేవా ఆధ్వర్యంలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన 2024 తెలంగాణ రాష్ట్ర పురస్కార అవార్డును అందుకున్నారు. కమాన్ ఊరు మండలం గుండారం గ్రామానికి చెందిన జబ్బర్ ఖాన్ గత 30 సంవత్సరాలుగా 1993 నుండి వివిధ పత్రికల్లో కథనాలు వ్యాసాలు వార్తలు రాసి ప్రజల మన్నలను పొందారు దీంతో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు గుర్తించి ఆయనను శాలువాతో సత్కరించి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ జబర్దస్త్ వెంకీ మంకీ ఆట మల్లేష్ దయానంద్ గాంధీ యూట్యూబ్ వర్షిని ప్రశాంత్ అంత అడుగుల నాగరాజు రాజేందర్ సునీల్ భూపల్లి జ్యోతి డాక్టర్ మేకల శరణ్య మారుతి పాల్గొన్నారు. వ అనుకోవడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి బిజెపి మండల శాఖ అధ్యక్షుడు అజయ్ తోపాటు డాక్టర్ ఖాన్ ఆహాద్ అన్వర్ జాఫర్ద్ ఖాదర్ వాజిద్ ఆజర్ సుహేల్ తప జుల్ దండే సదయ్య మతిన్ ఖాన్ రఫీక్ పెండ్యాల రాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ప్రాధాన్యత అంశాలు
-త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ఇండ్ల మ్యాపింగ్ చేయాలి
-ప్రత్యేక అధికారులతో గ్రామపంచాయతీల పాలన అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -05 అక్షరం న్యూస్**

గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తూ ప్రజలకు అందే సేవలలో ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం విధులను ప్రత్యేక అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులతో గ్రామ పంచాయతీ విధులు, నూతన పంచాయతీ రాజ్ చట్టం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లిగ్రామాల్లో సర్పంచ్ ల పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రామాలలో మంచి పరిపాలన అందించే అవకాశం మనకు లభించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు, అభివృద్ధి పనులు, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక అధికారులు ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ప్రస్తుత పారిశుధ్య పరిస్థితిని గమనించాలని, చెత్త సేకరణ, ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు చేయడం , గ్రామాలలో రోడ్డుపై చెత్త వేయకుండా ఉండడం వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.గ్రామాలలో అధికంగా చెత్త ఉండే ప్రదేశాలను వల్నరబుల్ ప్రదేశాలుగాగుర్తించి అక్కడ మార్పు వచ్చే విధంగా ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు సైతం ప్రత్యేక అధికారుల పాలనలో స్పష్టమైన మార్పు కనిపించాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి త్రాగునీటి సరఫరా చేస్తున్నామని, గ్రామాల్లో నూతనంగా కట్టుకున్న ఇండ్లు, ఎత్తయిన ప్రాంతాల్లోని ఇండ్లకు, వివిధ కారణాల వల్ల నీటి సరఫరా లేని ఇండ్లను మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ప్రత్యేక అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఉన్న ఇండ్ల మ్యాపింగ్ పూర్తి చేసి గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమన్వయం చేసుకుంటూ రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి గ్రామీణ ప్రాంతంలో ప్రతి మనిషికి 100 లీటర్ల చొప్పున రోజు నీటి సరఫరా చేయాల్సి ఉంటుందని, నీటి సరఫరా సమయంలో ఉన్న ఇబ్బందులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు.గ్రామాలలో కొన్ని ఇండ్లకు నల్ల కనెక్షన్ ఉన్నప్పటికీ సరైన మోతాదులో నీటి సరఫరా కావడం లేదని, అటువంటి అంశాలను సైతం పరిశీలించి వాటి పరిష్కారానికి స్థానిక గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్ లలో ప్రత్యేక శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం సంరక్షించే దిశగా మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, అలాగే నర్సరీలను పరిశీలించి అక్కడ ఉన్న మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఆర్.డబ్ల్యు.ఎస్., పి.ఆర్., మిషన్ భగీరథ అధికారులు, ట్రైనర్ లు డి.టి.ఎం. సురేందర్, డి.ఎల్.పి. ఓ. రాంబాబు, ఎస్.బి.ఎం. రాఘవులు, డి.పి.ఎం. రజాక్, జి.పి. ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 16 న దేశవ్యాప్త కార్మిక సమ్మె

– గ్రామీణ భారత్ బంద్ లో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయండి – సిఐటియు




**జ్యోతి నగర్ ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

2024 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని ఈరోజు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లోని భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాలో ప్రచారం చేసారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కన్వీనర్ కామ్రేడ్ గీట్ల లక్ష్మారెడ్డి మరియు సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రతిఘటన సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు, కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు అలాగే హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులు అందరూ ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. కనీస వేతనం 26వేల రూపాయలుగాను, కనీస పెన్షన్ 10000 రూపాయలుగా ఉండాలని, భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునర్నిర్మించి తగిన నిధులు కేటాయించాలని, పట్టణ పేదలకు పనికి ఆహార పథకం వర్తింపజేయాలని, అడ్డా కూలీలకు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలతో విశ్రాంతి గదులు ప్రతి అడ్డాలో ఏర్పాట్లు చేయాలని అందరికీ జీవిత బీమా కల్పించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేయడం జరిగింది. ఇంకా కార్యక్రమంలో ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కో కన్వీనర్ తుంగపిండి మల్లేష్ కమిటీ సభ్యులు టి రవీందర్, భవన నిర్మాణ కార్మికులు వంశీ, భూఖ్య లక్ష్మి, బి శంకర్, లతోపాటు సుమారు 50 మంది అడ్డా కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతి నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వం మారిన విద్యార్థులపై ఆగని అరాచకాలు
- వార్డెన్ పై వెంటనే సస్పెండ్ చేయాలి
- నిందితులను కటినంగా శిక్షించాలి
- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ డిమాండ్



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 05 అక్షరం న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుఅజయ్ మాట్లాడుతూ భువనగిరిలో పదోవ తరగతి విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని విద్యార్థుల వసతి గుర్హలోకి ఆటో డ్రైవర్లు ఎలా ప్రవేశిస్తారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆటో డ్రైవర్లను వార్డెన్ వసతి గృహాల్లోకి ఎలా అనుమతించరో వార్డెన్ తెలపాలని పదే పదే పిర్యాదు చేసిన వార్డెన్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వసతి గృహాల్లో భద్రత విపల్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు దీనిపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు గడుస్తున్న విద్యా శాఖకు మంత్రి లేరని ప్రభుత్వంపై మండిపడ్డారు ప్రభుత్వనికి విద్యా వ్యవస్థపై విద్యార్థులపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు రోడ్ మీద ఫుడ్ స్టాల్ తొలగిస్తే వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థులు మరణిస్తే స్పందన కరువైందన్నారు ఈ ఘటనను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది మరణించిన విద్యార్థులకు కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఏబీవీపీ తరుపున హెచ్చరిస్తున్నాము గత ప్రభుత్వం మంత్రులని ఎమ్మెల్యేను ఎలా అయితే అడ్డుకున్నామో ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వం మంత్రులకు ఎమ్మెల్యేకు కూడా అదే పరిస్తితి తప్పదని హెచ్చరిస్తూ ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి నిందితులపై కటినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు విద్యార్థుల వసతి గృహాల్లో కటిన భద్రత కల్పించాలి అని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీపతి సాయి తేజ జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ ఓమేష్ నగర కార్యదర్శి అజయ్ నాయకులు అజయ్ రాము సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మలకు సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి 05(అక్షరంన్యూస్)**

:పినపాక మండలం సీతంపేట గ్రామానికి చెందిన తాండ్ర లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి మృతురాలి కోడలు రజితకు ఆర్థిక సహాయంగా వెయ్యి రూపాయల నగదు, 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సహాయ కార్యక్రమాలు చేశామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం తెలియజేశారు. సహకరించిన కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతంపేట గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా రత్న అవార్డుకు ఎంపికైన మెగా బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్




**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 05 అక్షరం న్యూస్**

బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ మరియు దేవా కళాబృందం వారు సంయుక్తంగా నిర్వహించిన 2024 తెలంగాణ రాష్ట్ర పురస్కారాలు కార్యక్రమం గోదావరిఖని ప్రాంతంలోని ఆర్ సి క్లబ్బులో నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్య వైద్య సామాజిక సేవ కళా సాహిత్యం తదితర రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న వారికి 2024 తెలంగాణ రాష్ట్ర పురస్కారాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా నుండి మెగా బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ నెలకొల్పి వేల మందికి రక్తదానం చేస్తూ మరియు ఫౌండేషన్ సభ్యులు అత్యధిక సార్లు రక్తదానం చేసినందుకు సేవా రత్న అవార్డుకు ఎంపికైన మెగా బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ 91 వ సారి రక్తదానం ప్రధాన కార్యదర్శి కొండేటి రాజయ్య పటేల్ 55వ సారి రక్తదానం వైస్ ప్రెసిడెంట్ కుడపత్రి శ్రావణ్ 46వ సారి రక్తదానం ప్రచార కార్యదర్శి కదమంచి శివ 41వ సారి రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జబర్దస్త్ టీం వెంకీ మంకీ సినీ కొరియోగ్రఫీ ఆట మల్లేష్ జానపద కళాకారుడు అంతడుపుల నాగరాజు మరియు బిట్ బిట్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు తుమ్మల విజయ్ దేవా కళాబృందం గ్రాండ్ మాస్టర్ కొరియోగ్రాఫర్ పులిపాక దేవేందర్ డాన్స్ మాస్టర్ వీర్ల ప్రశాంత్ శాలువాలతో సత్కరించి అవార్డులు అందజేశారు సేవారత్న అవార్డు కు ఎంపిక చేసిన తుమ్మల విజయ్ పులిపాక దేవేందర్ గార్లకు సేవ రత్న అవార్డు అందుకున్న మెగా బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు

## నిరుపేద మహిళలకు బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్):-**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి కూతురు అల్లుడు రాచర్ల సతీష్ కావ్య ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం నేరేడుచర్లలో నిరుపేదలకు బియ్యం నిత్యవసర సరుకులుపంపిణీ చేశారు, మేడారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళలు భీమన సైదమ్మ ఏమోరి సీతమ్మ లకు బియ్యం నిత్యవసరసర్కులతో పాటు ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్ రావు 500 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అనంతరం మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాచకొండ విజయలక్ష్మి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, గరిణె అరుణకుమారి , పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, కోశాధికారి గరిణె రాధిక, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ ,ఉపాధ్యక్షుడు కందిబండ హరిప్రసాద్, వనిత క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సంధ్య ,మాజీ కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి, భువనగిరి కళావతి శ్రీరామ్ ధనలక్ష్మి గరణె అనురాధ రాచకొండ పావని కట్టమూరివిజయ ఏచూరి పద్మ చిత్తనూరి సమత తదితరులు పాల్గొన్నారు



## యువసేన యూత్ అధ్యక్షులుగా ముంజాల సంజీవగౌడ్



**వరంగల్ జిల్లా /ఖానాపురం మండలం/ ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్/**

మండలంలోని ధర్మరావుపేట గ్రామం లో సోమవారం యువసేన యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షులు గా ముంజాల సంజీవ గౌడ్ , ప్రధాన కార్యదర్శి గా కెళ్ళాపు విష్ణు మూర్తి, ఉపాధ్యక్షులు గా కన్నెబోయినా రమేష్ కోశాధికారిగా నాగినేని వెంకన్న, సహాయ కార్యదర్శి గా గడ్డం అశోక్ , ముఖ్య సలహాదారులు ముంజాల రాజేందర్ గౌడ్ ,కార్యవర్గ సభ్యులు వేల్పుల సుధాకర్ ,గడ్డం బాబు, బండి ప్రవీణ్ ,తోట ప్రశాంత్ ,సముద్రాల మహేందర్ లను ఎన్నుకున్నారు.ఈసందర్భంగా అధ్యక్షులు ముంజాల సంజీవ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో పలు సామాజీక కార్యక్రమాలు ,అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.గ్రామస్థుల సహకారంతో గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులందరికీ నూతన అధ్యక్షులు పేరుపేరునా కృతజ్ఞతాభినందనలు తెలిపారు

## గోలివాడ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్గం మండలం గోదావరి ఒడ్డున గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి మూడు లక్షల పైగా భక్తులు వస్తారని ఆ మేరకు పూర్తి సదుపాయాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోలి వాడ జాతర వద్ద నేల చదును పనులను ఆయన ప్రారంభించారు. అమ్మవార్ల గద్ద ల సమీపంలో ఎన్టిపిసి చేపడుతున్న ప్రహరీ నిర్మాణ సిమెంటు స్తంభాలను తనే బ్లెడ్ ట్రాక్టర్ తో ఎమ్మెల్యే కూల్చి వేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ గోడ నిర్మించడం సరైనది కాదన్నారు. దర్శనం కోసం వచ్చే వృదులు, గర్భిణీలు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు కలిగే విధంగా చేయాలన్నారు, జాతర ఏర్పాట్లకు సంభంధిత వివిధ అధికారులు ప్రభుత్వం తో పాటు ఎన్టిపిసి పూర్తి సహకారాన్ని అందించాలన్నారు ఈ కార్యక్రమంలో అంతర్గావ్ మండల ఎంఆర్ఓరామ్మోహన్ రావు, ఎంపీడీవో, యాదగిరి సమ్మిరెడ్డిలు, స్పెషల్ ఆఫీసర్ స్వరూపరాణి, సెక్రటరీ స్రవంతి, వివిధ పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఎన్టిపిసి లో మూడు యూనిట్లు రామగుండంలోజెంకో యూనిట్ తెచ్చేవరకు విశ్రమించేది లేదు

### నియోజకవర్గ అభివృద్ధికి ఎన్టీపీసీ 500 కోట్లు ఇవ్వాలి

జ్యోతి నగర్ ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్,: తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ఆవరణలో మరో మూడు ఎనిమిది వందల మె గవాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్లను తెచ్చే వరకు విశ్రమించేది లేదని రామగుండం శాసనసభ్యులు అన్నారు. సోమవారం ఎన్టిపిసి లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రామగుండంలో మూడు ఎనిమిది వందల మెగావాట్ల యూనిట్ల అవసరం లేదని లేఖలు ఇచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నాలుగు వేల మెగావాట్ల యూనిట్లు నెలకొల్పాలని ఎన్టిపిసికి చట్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో కాకుండా మరి ఎక్కడో నిర్మించాలని అప్పటి గవర్నమెంట్ కోరిందని దాంతో ఎన్టిపిసి వెనక్కి పోయిందని కమిషన్ల కోసం బొగ్గు రవాణా 250 కిలోమీటర్ల దూరం ఉండే యాదాద్రిలో నిర్మాణం చేపట్టారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం రామగుండం ఎన్టిపిసి లోనే మరో మూడు యూనిట్లు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నామని, రామగుండం జెన్కో బి థర్మల్ స్టేషన్ పవర్ ప్లాన్ స్థానంలో 800మెగా వాట్ల మరో యూనిట్ రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలని అన్నారు. ఇందుకోసం తాను ప్రాణాలైనా అర్పిస్తానని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ విషయంలో గత రెండు నెలలుగా అడుగుతున్నానని చెప్పారు. లేకపోతే ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువత పెరుగుతుందని అదేవిధంగా ఇక్కడ ఉపాధి లేక ఈ ప్రాంత నిర్మానుషంగా మారుతుందన్నారు. ఇప్పటికే సింగరేణి బొగ్గు గనులు మూత పడిపోయి అనేకమంది కార్మికులు వెళ్లిపోయారని ఇక్కడ కొత్త పరిశ్రమలు రాకపోతే ఈ ప్రాంతంలో ఎవరు ఉండరని అన్నారు అందుకే రామగుండం నియోజకవర్గంలో అవసరమున్న మేరకు పరిశ్రమలు స్థాపించడానికి తాను కృషి చేస్తానన్నారు. ఎన్టిపిసి సంస్థ ఇప్పటివరకు సి ఎస్ ఆర్ ప్రారంభించిన అప్పటినుంచి ఎంత నిధులు కేటాయించారో లెక్కలు చెప్పడం లేదన్నారు ఈ ప్రాంతంలో అభివృద్ధి చేయాల్సిన నిధులను రాష్ట్రంలో నలుమూలలకు తరలించారని చెప్పారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు ఎవరు కూడా పట్టించుకోలేదని ఇక్కడ సర్వస్వ ద్వారా ఇచ్చిన లక్షలాది మంది పొట్ట కొట్టి ఈ ప్రాంత అభివృద్ధి చేయకుండా ఇతర ప్రాంతాలకు రాజకీయ పలుకుబడి ఒత్తిళ్లతో డబ్బు పంపిణీ చేశారని ఆయన తెలిపారు ఇకనుంచి అలా జరగదు అన్నారు రామగుండం నియోజకవర్గంలోని ఎంపీటీసీ ఎఫెక్ట్ ఏరియాల్లో అభివృద్ధికి 500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్టిపిసిలు ప్రభావిత ప్రాంతాలైన గ్రామాలు పలు డివిజన్లలో ఎన్టిపిసి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్టిపిసి నుంచి గోదావరిఖని వరకు సర్వీస్ రోడ్లు వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు పది సంవత్సరాలుగా సర్వీస్ రోడ్డులు లేకపోయినా ఎవరు పట్టించుకోలేదని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు ఎన్టిపిసి లో కాంట్రాక్టు కార్మికులకు ధన్వంతరి ఆసుపత్రిలో పరీక్షలు చేయడమే కాకుండా మందులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్టిపిసి స్థలం కేటాయిస్తే ఈఎస్ఐ ఆసుపత్రి వెంటనే నిర్మాణం చేపడతామని చెప్పారు. గోదావరిఖని నుంచి డిఫారెస్ గడ్డ వరకు రోడ్డు సర్వీస్ రోడ్లు వేసి గార్డెన్ ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు గత రెండు నెలల కాలంలో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి దాదాపు 70 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించామని చెప్పారు ఎన్టిపిసి బూడిద విషయంలో పాత పద్ధతులే పాటించాలని సొసైటీలకే అప్పగించాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ పాత పెల్లి ఎల్లయ్య మల్లికార్జున్ ఆసిఫ్ పాషా ఇమ్ ఏ రహీమ్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# మత్తు కు చిత్తవుతున్న యువతపై దృష్టి సారించండి..

- విద్యార్థి యువతే లక్ష్యంగా పెట్రేగిపోతున్న మత్తు మాపియాకు అడ్డుకట్టావేయాలి.
- విద్యా సంస్థల వద్ద నిఘా పెంచండి.
- సీపీకి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం వినతి.



ఖమ్మం జిల్లా / ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 5 /అక్షరం న్యూస్ :/

గంజాయ్ ఎంజాయ్ అంటూ మత్తు పదార్థాలకు బానిసవుతున్న విద్యార్థి యువత ను కాపాడి రేపటి భారతావనిని నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ తెలిపారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి సునీల్ దత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాలను అడ్డాగా చేసుకొని విక్రయదారులు విద్యార్థులు యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరికి మత్తు పదార్థాలు అలవాటు చేస్తుంటే మరికొందరిని మత్తు పదార్థాల రవాణాకు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లోని విద్యార్థులపై ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే గంజాయి విక్రయిదారులు విద్యాలయాలు హాస్టల్స్ ను అడ్డాలుగా మలుచుకుంటున్నారన్నారని తెలిపారు. విక్రయిదారులు కొన్ని అడ్డాలను ఎంచుకొని అడ్డాలకు గంజాయిని అందజేస్తున్న పరిస్థితి దారుణంగా ఉందన్నారు. హాస్టల్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న బాలురు ఉపాధి లేక ఖాళీగా ఉంటున్న వారిని ఎంచుకొని గంజాయి రవాణాకు ఉపయోగిస్తున్నారని ఇది అత్యంత దాయనీయమని పేర్కొన్నారు. కొద్ది సమయం కేటాయిస్తే ఎక్కువ డబ్బు వస్తుండడంతో విద్యార్థులు యువకులు రవాణాకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత ఎడ్యుకేషన్ హబ్ గా ఖమ్మం నగరం అవతరిస్తున్న తరుణంలో ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి ఎక్కువ శాతం విద్యార్థులు వస్తుండడంతో విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆసరాగా చేసుకొని విద్యార్థులను యువకులను మత్తులో దించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి విద్యాలయాల్లో నిఘ పెంచి విద్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా చందూలాల్ నిఖిల్ ప్రతాప్ రాజు నరేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సీఐ శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన కోటపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 5 / అక్షరం న్యూస్:/ రఘునాధపాలెం మండల నూతన సిఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసిన కోటపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటె ముక్కుల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు బండి రమా తంగెళ్లపల్లి వెంకన్న పగిళ్ల కృష్ణ తగరం ఉప్పల్లి కోటపాడు గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు బరిగల ఉపేందర్ సాజిద్ లక్ష్మీనారాయణ నాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ కు ఆత్మీయ వీడ్కోలు...



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 5 /అక్షరం న్యూస్ :/**

రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవీ కాలం ముగిసిన నేపథ్య సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుడిపూడి శారద- రామారావు దంపతులను ఉప సర్పంచ్ కుందే సాహెబ్ పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడిపూడి శారదా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించిన అధికారులకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు కార్యదర్శి గ్రామ పంచాయితీ సిబ్బంది ఐకెపి సిబ్బంది అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.

# అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కలిసిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

- ఐఎన్టీయుసి గెలుపుకు కృషి చేసిన ఎమ్మెల్యే ను శాలువ కప్పి సన్మానం



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి.05/అక్షరం న్యూస్బీ సింగరేణి గుర్తింపు సంఘము ఎన్నికల్లో ఐఎన్టియుసి కార్మిక సంఘం విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన అశ్వారావుపేట ఎమ్యెల్యే జారే ఆదినారాయణను కలిసి ధన్యవాదాలు తెలిపిన ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రాజాక్. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘము ఎన్నికల సమయంలో కార్మికులతో మమేకమై ప్రతిరోజు సమావేశాల్లో పాల్గొని సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలలో సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంతో కాలంగా ఏదురుచుస్తున్న సింగరేణి కార్మికుల కోరికలను త్వరితగతిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రాజాక్ ఎమ్యెల్యే జారే ఆదినారాయణను కోరారు. అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను శాలువ కప్పి సన్మానించారు.

# ముస్తాబాద్ లో గావ్ చలో.. బస్తీ చలో





రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ఫిబ్రవరి-05(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ అధ్యక్షతన గావ్ చలో బస్తి చలో అభియాన్ వర్క్ షాప్ కార్యక్రమంను సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహిస్తున్నా. ఎన్నో సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ముందుకు సాగుదము అన్నారు. ప్రతి గ్రామంలోని గడపగడపకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ వాటి గురించి వివరిస్తూ రాబోయే రోజుల్లో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మరొక్కసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి సౌల క్రాంతి జిల్లా ఉపాధ్యక్షులు మీసా సంజీవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏళ్ల గిరిధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు కుడుకుల జనార్ధన్ బిజెపి జిల్లా కార్యాల సహాయ కార్యదర్శి బాద నరేష్ కరెడ్ల రమేష్ రెడ్డి చిట్టినేని శ్రీనివాసరావుగావ్ చలో బస్తీ చలో కో కన్వీనర్ చిగురు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# గిరిజన దర్బార్లో గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించిన. ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 06/ అక్షరం న్యూస్:**

వాతావరణం మార్పు, ఉదయం పూట పొగ మంచు ప్రభావం వలన దట్టంగా పొగ మంచు ఏర్పడడంతో ఆశ్రమ పాఠశాల గురుకులలో పరిసరాలు కనపడక, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున ఆశ్రమం పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, వారు బయటికి రాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్లో భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, మోటారు, బోరు ఇప్పించుట కొరకు, మారుమూల గిరిజన గ్రామాలలో త్రీఫేస్ కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయుట కొరకు, జిసిసిలో డీలర్ పోస్టు ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీపై రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసుకొని మత్స్యకారుల సొసైటీ ఏర్పాటు కొరకు, ప్రభుత్వం, ప్రైవేటు రంగాలలో స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, మరియు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులు బాటు కల్పించుట కొరకు, అలాగే పోడు భూములకు పట్టాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్దిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వరరాజు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన బి. ఎడ్, కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్. వీరు నాయక్ నియామకం..




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 5 /అక్షరం న్యూస్ : ఐ.టి.డి ఏ మరియు గిరిజన సంక్షేమ శాఖ ఽ ం య ు ు క్ ం గా నిర్వహించబడుతున్న గిరిజన బి.ఎడ్, కళాశాల ప్రిన్సిపాల్ గా డా. వీరు నాయక్ ను ఐ.టి.డి ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ సోమవారం నియమించారు. గిరిజన సంక్షేమ శాఖ లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 31 సంవత్సరాలుగా పనిచేస్తున్న డా. వీరు నాయక్ గతంలో గిరిజన బి.ఎడ్, కళాశాల స్థాపన నుండి 8 సంవత్సరాలు అధ్యాపకునిగా పని చేసారు. గిరిజన సంక్షేమ శాఖ లో సుధీర్ఘ అనుభవం కలిగిన డా. వీరు నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పి హెచ్ డిబీ, పూర్తి చేసిన మొట్టమొదటి,ఏకైక అభ్యర్థి కావడం విశేషం. డా. వీరు నాయక్ కు నియామక ఉత్తర్వును ప్రాజెక్ట్ అధికారి అందిస్తూ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా డా. వీరు నాయక్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి గిరిజన బి.ఎడ్, కళాశాల స్థాపన జరగడం గిరిజనుల అదృష్టం అని , అటువంటి కళాశాలలో స్థాపన సమయంలో పనిచేసిన అనుభవం ఉందని, ఆ అనుభవంతో మరియు గౌరవ అధికారుల సహాయ సహకారాలతో కళాశాలను మరింత ప్రతిష్టాత్మక%శీ%గా నిర్వహిస్తామని తెలియజేసారు. గిరిజన విద్యార్థులకోసం ఉపాధ్యాయ శిక్షణను మరింత వినూత్నంగా అభివృద్ధి చేసి కళాశాల పేరు ప్రతిష్టలను పెంపొందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేస్తానని చెప్పారు. దేశంలోనే ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న గిరిజన బి.ఎడ్, కళాశాలకు ప్రిన్సిపాల్ గా అవకాశం కల్పించిన ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ కు, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు నూతన ప్రిన్సిపాల్ గా నియమించబడిన డా.వీరు నాయక్ కు స్వాగతం పలికారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆట వస్తువుల పంపిణీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 05/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఖానాపూర్ అంగన్వాడీ కేంద్రం లో చిన్న పిల్లలకు బొమ్మలు, అంగన్వాడీ టీచర్లకు అందజేశారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్దపులి కిషన్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ యాదయ్య, శ్రీరాములు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల విలువైన గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 5/ అక్షరం న్యూస్ : ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు, సోమవారం ఉదయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ , భద్రాచలం వద్ద విజయ లక్ష్మి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది వెహికల్ చెకింగ్ విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా భూపాల్ పల్లి జిల్లా కు చెందిన బౌత్ రాకేష్ మరియు రాజు లు స్నేహితులు. తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ డబ్బులు మరియు కూలి చేసిన డబ్బులు జల్సా లకు అతిగా ఖర్చు చేసుకొని, సరిపోకపోవడం వల్ల గంజాయి వ్యాపారం చేయాలని ఆలోచన వచ్చి, వీరు ఒక మోటార్ సైకిల్ పై ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోనీ కలిమేల పరిసర ప్రాంతాలలో ఋషి అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి భూపాల్ పల్లి జిల్లాలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తుల కు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా, మొదటి వ్యక్తి బౌతు రాకేష్ నీ పట్టుకోవడం జరిగింది. రెండో వ్యక్తి రాజు మోటార్ సైకిల్ దిగి పరారు అయినాడు. ఇట్టి పట్టుబడిన నిందితుని వద్ద నుండి 7 కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోనును స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటి విలువ 2 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించడం జరిగింది. మిగతా ఇద్దరు పరారీలో ఉన్నారు...

# మధుబన్‌కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ : మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు కాలనీలో నెలకొన్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనుల కోసం తదితర అన్ని సమస్యల పై మౌలిక సదుపాయాల కోసం కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ ఎంసీ అధికారులతోకలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకోని రావడం జరిగిందన్నారు. డివిజన్ ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ గ్రేటర్ హైదరాబాద్ లోనే అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చి దిద్దడానికి అహర్నిశలు ప్రత్యేక ప్రణాళిక, కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, లిక్కి వెంకటేశ్వర్, లక్ష్మయ్య, రాజవర్ధన్ రెడ్డి, చిన్న, కృష్ణారెడ్డి, గోపి, ఎన్ను శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజ్ చేయాలి..

- పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- హాస్పటల్ సూపరిండెంట్ రామకృష్ణ కు సమ్మె నోటీసు అందజేత
- కార్మికుల హక్కుల సాధన కోసం జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి సీఐటీయూ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 5 /అక్షరం న్యూస్ : ప్రభుత్వ ఏరియా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, క్రిటికల్ కేర్, సెక్యూరిటీ విభాగాలలో కాంట్రాక్ట్ పద్ధతిని ఎత్తివేసి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. కృష్ణ అధ్యక్షతన జరిగిన హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తోందని అన్నారు. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని కనీస వేతన చట్టం ప్రకారం కార్మికులకు 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. గత మూడు నెలలుగా హాస్పటల్ శానిటేషన్ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెలో హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్ పాల్గొంటున్నట్లు హాస్పిటల్స్ సూపర్డెంట్ రామకృష్ణ గారికి సమ్మె నోటీసు అందించడం జరిగింది. పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సార్వత్రిక సమ్మె అనంతరం నిరవధిక సమ్మె సమ్మెకు పూనుకుంటామని వారు తెలిపారు... ఈ సమావేశంలో రమాదేవి, నరసింహారావు, ఎంవి రమణ, భవాని, ఎం చిట్టెమ్మ, జి మమతా, ఎస్ కే మహబూబ్, జి కుమారి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో నాలుగు వినతుల స్వీకరణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ : ప్రజా వాణిలో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని వివరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న ధరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు.

## పాత గ్రామ పంచాయతీలో బ్యాలెట్ బాక్సులను తొలగించాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 05/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డు పాత గ్రామపంచాయతీలో బ్యాలెట్ బాక్సులను సత్వరమే తొలగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె శశాంక్‌ను నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ రేఖ యాదగిరి, కౌన్సిలర్ ఉషారాణిలు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 వ వార్డులో ఉన్న పాత గ్రామపంచాయతీ ఆఫీస్ ప్రస్తుత మున్సిపల్ వార్డ్ ఆఫీస్ లో ఉన్న ఇతర మున్సిపాలిటీలకు సంబంధించిన ఎలక్షన్ బ్యాలెట్ బాక్స్ లను ఇక్కడి నుంచి తొలగించి ఇతర ప్రదేశాలకు తరలించాలని కోరారు. అంతేకాకుండా స్థానిక ప్రజల అవసరార్థం కేటాయించాలన్నారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## టెక్స్ అకాడమీ ద్వారా ఇంజినీరింగ్ మరియు పిజి విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 05/ అక్షరం న్యూస్ : చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో టెక్స్ అకాడమీ ఇంజనీరింగ్ మరియు పి.జి విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులు గల విద్యార్థుల కోసం ఆన్‌లైన్ ధ్వారా పోటీ పరీక్షను నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న వీరభద్ర గాండ్ల, ఎంబిఏ చదువుతున్న పులుగారి సంతోష్ రెడ్డి, ఎం సుమన్ శ్రీ, సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న సాయి తేజ యాదవ్, రేణుశ్రీ ఒర్సు, సాయి కిరణ్ కనుగులా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ సి.వి. నర్సింహులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత కోర్సులు, ప్లేస్‌మెంట్ అందించే డ్రైవ్‌లు విద్యార్థుల సంకేతిక వికాసని కై ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు. కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని మోహన్ దాస్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ తెలిపారు. సివిల్ డిపార్ట్‌మెంట్ విభాగధిపతి ప్రొఫెసర్ కె. జగన్నాథ రావు ఉచిత ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు. ఉచిత కోర్సులు, ఉద్యోగాలకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు కోర్సులు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్, యాజమాన్యానికి ప్లేస్‌మెంట్ అడ్వైసర్ సిడిసి, ఎన్.ఎల్.ఎన్.రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెస్సొర్స్ కళ్యాణ్, చంద్రకాంత్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తా

- ఏడాదిలోపే అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు కృషి....
- ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తాం....
- పాల్వంచలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి జిల్లా పాల్వంచ ఫిబ్రవరి.05 : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తాను అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోనీ కెసిఆర్ నగర్, జ్యోతి నగర్, పాత పాల్వంచ, గొల్లగూడెం, సీతరమపట్నం, కరకవగు, పేట చెరువు, తెలంగాణ నగర్, రాహుల్ గాంధీ నగర్, ఇందిర కాలనీ లలో సీసీ రోడలు, డ్రైన్ లు పనులను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏడాదిలోపే అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు కృషి చేస్తాను అని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తూ నియోజకవర్గంనీ మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంలో చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన కోసం కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, సాంకేతిక ఇబ్బందులను అధిగమించి కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి వైపు అడుగులు వేద్దామని, తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోని నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని, మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించే దుకు చర్యలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష, మున్సిపల్ కమిషనర్ స్వామి, తాసిల్దార్ నాగరాజు, సిడిపిఓ, మున్సిపల్ డి.ఈ, ఏ.ఈ, ఎలక్ట్రికల్ ఏ.ఈ, మిషన్ భగీరథ డి.ఈ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీజేపీ గెలుపు ఖాయం**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 05/ అక్షరం న్యూస్ : కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ ప్రజలు నరేంద్ర మోడీని గెలిపిస్తామని అంటున్నారని ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బిజెఎంసి పరిధిలోని గంధంగూడ లోని మైత్రివనంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బిజెపి నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గెలుపుకు కార్యకర్తలంతా సైనికుల్లా పని చేద్దామని పిలుపునిచ్చారు. అన్య శాస్త్రాన్ని మించిన బ్రహ్మాస్త్రం నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. దళారులు లేకుండా రూ.34 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వెళ్లాయని అన్నారు. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఇంటి ఇంటికి వెళ్తామని చెప్పారు. ఇండియా కూటమిని దేశ ప్రజలు ఎవరు నమ్మడం లేదని ఆయన అన్నారు. హిందూ భావం వలన బిజెపికి గెలుపు అవకాశాలు చాలా ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులలో కమిషన్లు లక్షల్లో అవినీతి చేశారని ఆరోపించారు. ఈ పది సంవత్సరాలలో కేంద్రంలో ఎక్కడ కూడా అవినీతి జరగలేదని అయన అన్నారు. విదేశాల్లో సైతం భారత్కు జాతి పెరిగింది దేశంలో మోడీకి దీటైన నేత ఎవరూ లేరని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ధరణి లపై సీఎం రేవంత్ రెడ్డి సిబిఐ విచారణ చేయిస్తానని చేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, కెఎస్ రత్నం, శ్రీధర్ , సామ రంగారెడ్డి, సునీత, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, మహాలింగం గౌడ్, మల్లారెడ్డి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలపై స్టేషన్లో ఫిర్యాదు

- పద్ధతి మార్చుకోకపోతే గుణపాఠం తప్పదని హెచ్చరికలు
- మంచిర్యాల ఎమ్మెల్యే కే.ప్రేమ్సాగర్ రావు




**మంచిర్యాలబ్యూరో,ఫిబ్రవరి5,(అక్షరం న్యూస్):**

మంచిర్యాలలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన పార్లమెంటరీ స్థాయి సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సోమవరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చెప్పుతో కొడతా అని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పట్టణ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేసారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాలు మేరకు మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఆరోజు ఫిర్యాదు చేసారు.ఆ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పెంట రజిత,పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత,పట్టణమైనార్టీ అధ్యక్షులు నజీర్,యూత్ కాంగ్రెస్ నాయకులి సురేందర్,ఎన్ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు వెంకట సాయి కాంగ్రెస్ నాయకులు జగన్ శ్రీనివాస్ గౌడ్,బోల్లం భీమన్న ,కంకణాలు శ్యామ్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి**



రాజన్న సిరిసిల్ల బ్యూరో /ఫిబ్రవరి-05(అక్షరం న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పద్ధతి మార్చుకొని గౌరవాన్ని కాపాడుకోవాలని సిరిసిల్ల పట్టణ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు ను రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం సాయంత్రం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు ప్ల కార్డులు కట్టుకొని అంబేద్కర్ చౌక్ లో బైఠాయించి ధర్నా, నిరసన కార్యక్రమాలు కొనసాగించారు. బీఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలను ఇక ముందు నుండి మానుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజలు హర్షించరని, తగిన సమయంలో తగిన విధంగా జవాబు చెబుతారని చక్రపాణి హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ జింద%శీ% కళా చక్రపాణి, తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస, నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు గుండ్లపల్లి పూర్ణచందర్, తుమ్మరాజు, , దార్ల సందీప్, గడ్డం లత భాస్కర్, అన్నారపు శ్రీనివాస్, కుంబాల మల్లారెడ్డి, వెంగళ శ్రీనివాస్, కోడం సంధ్యారాణి, ఎర్రవెల్లి వెంకట రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించి ఔన్నత్యాన్ని చాటుకున్న మిత్రులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఫిబ్రవరి-05(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో అప్పుల బాధతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి బత్తుల రాజు అనే యువకుడు ఆత్మహత్య చేసుకోవడం తో. అతనికి భార్య సింధూర ఇద్దరు చిన్న పిల్లలు ఒక కుమారుడు ఒక కుమార్తె ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఇబ్బందులు పడుతోంది. ఈ విషయాన్ని గమనించిన సహచర మిత్రుల తో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా తమ మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో అందరూ కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.సోమవారం మృతుడు బత్తుల రాజు ఇంటీ కి వెళ్లి మిత్రబృందం వారి ఇంటికి వెళ్లి ఒక లక్ష ఆరు వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గుండం నర్సయ్య, సౌళ్ళ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## గృహజ్యోతి పథకానికి వివరాలను తెలపాలి...

**- బచ్చన్నపేట విద్యుత్ ఏఈ రాజ్ కుమార్...**



బచ్చన్నపేట/ఫిబ్రవరి5/ అక్షరం న్యూస్:

విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకం పొందుటకు తమ ఆధార్ కార్డు, ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు) వివరాలను విద్యుత్ సిబ్బందికి తెలుపాలని బచ్చన్నపేట ఏఈ రాజు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ఇళ్ల వద్దకు మీటర్ రీడింగ్ తీయుటకు విద్యుత్ సిబ్బంది వస్తారని, వారికి తమ వివరాలను తెలిపి సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లు లోపు వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి





**కలెక్టర్ అనురాగ్ జయంతి**

రాజన్న సిరిసిల్ల, /ఫిబ్రవరి-5(ఆక్షరం న్యూస్)

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 22, డీపీఓకు 4, సిరిసిల్ల మున్సిపల్, హౌసింగ్, ఉపాధి కల్పన కార్యాలయాలకు 2 చొప్పున, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, వేములవాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయాలకు, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయని,. మొత్తం 36 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు ఈ. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, వేములవాడ ఆర్డీఓ మధుసూదన్, ఎస్డీసీ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా పశువైద్యాధికారి డాక్టర్ కే.సురేందర్ రెడ్డి



కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 05 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా పశు వైద్యాధికారి డాక్టర్ కే.సురేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.పద్మ, కారోబార్ బుడిగే అంజయ్య ప్రత్యేక అధికారి సురేందర్ రెడ్డి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో ప్రత్యేక అధికారుల పాలన ఏ విధంగా ఉంటుందో ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుప్పాల కనకయ్య, మాజీ సర్పంచ్ మామిడి సతీష్, వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు పాశం సమ్మయ్య, చెన్నాడి శ్రీధర్ రెడ్డి, కర్ణాబత్తుల మనోహర్, గట్టు వెంకటేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచులకు సన్మానం...



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్)

సర్పంచ్ పదవి కాలం ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గొల్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నారపోగు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ విలాసాగరం మణెమ్మ, వార్డు మెంబర్లను సోమవారం ఘనంగా సన్మానించారు. బీసీ సెల్ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, గ్రామ సెక్రెటరీ చిలుకూరు యాకయ్య, గ్రామ పెద్దలు యువకులు నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా గొల్లగూడెం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశామన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని వాటన్నిటిని పరిష్కరిచి గ్రామపంచాయతీ ప్రజల కోసం పనిచేసానని అన్నారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం వెంకట్రావు, గోలమందల వెంకటేశ్వర్లు, నందు రామకోటి, గొల్లమందల సురేష్ (దేవ ), బొడ్డు శీను, గుండ్ల బాలకృష్ణ,

గుండ్ల వెంకటేశ్వర్లు, ఇస్నాపల్లి వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి లక్ష్మణరావు, రావూరి రామకృష్ణ, అంగన్వాడి కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో గోదావరిఖని, గోలివాడ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష



జ్యోతి నగర్ ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని గోలివాడ సమ్మక్క జాతర నిర్వహణ విషయంలో సోమవారం మధ్యాహ్నం ఎన్టిపిసి మిలీనియం హాల్లో రామగుండం శాసనసభ్యులు సింగరేణి ఎఫ్సీఐ ఎన్టిపిసి జెన్కో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్ల విషయంలో పరిశ్రమలు తమ బాధ్యత తీసుకోవాలని అన్నారు. పర్మినెంట్గా ఇక్కడ ఏర్పాటు చయాలని నిర్వహణ కూడా చేస్తూ ఉండాలని కోరారు. జాతర సమయంలోనే కాకుండా నిరంతరం ప్రజలు మొక్కులు తీర్చుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఒక పర్యాటక స్థలంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఎన్టిపిసి ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్దర్ ప్రశాంత్ సామ్యూల్,మేయర్ అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వరరావు , ఎన్టీపీసీ, సింగరేణి, ఎఫ్.సి.ఐ అధికారులు.తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాస తీర్మానం





- **ఉద్రిక్తంగా ఇల్లందు మున్సిపల్ అవిశ్వాస సమావేశం**
- **రెండు పార్టీల మధ్య అవిశ్వాసం మిగిల్చిన వర్గ పోరు**
- **మొత్తం 24 మంది సభ్యులలో అవిశ్వాసం నెగ్గేందుకు కావలసిన సభ్యుల సంఖ్య 17**
- **నిర్ణీత సమయానికి సమావేశంలో పాల్గొన్నది 15 మంది మాత్రమే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు/ ఫిబ్రవరి.05 / అక్షరం న్యూస్బీ భద్రాద్రి జిల్లాలోని ఇల్లందు ,కొత్తగూడెం రెండు మున్సిపాలిటీల్లో అవిశ్వాసాల తంతు అధికార పార్టీ నుంచి కోనసాగుతుండగా ఇల్లందులో మాత్రం ఇందుకు భిన్నంగా తీరు కనిపిస్తుంది. జనవరి 11న జిల్లా కలెక్టర్ ప్రియాంకకు 19 మంది కౌన్సిలర్లు చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని సంతకాలతో కూడిన తీర్మానాన్ని అందజేశారు. వారి ఫిర్యాదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఫిబ్రవరి 5న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవిశ్వాసం ప్రవేశపెట్టాలని నిర్ణయించడంతో ఇందుకు సంబంధించిన నోటీసులను ఇల్లందు మున్సిపల్ కమిషనర్ ద్వారా అందజేయడం జరిగింది. కాగా ఫిబ్రవరి.05న కౌన్సిలర్లు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమామావేశాన్ని నిర్వహించిన కొత్తగూడెం ఆర్డీవో శిరీష ఇల్లందు మున్సిపాలిటీ లో మొత్తం 24 మంది సభ్యులలో సమావేశానికి 15 మంది సభ్యులు హాజరయ్యారని... కోరం పూర్తి కావడానికి 17 మంది సభ్యులు కావాల్సి ఉండడంతో కొంతసేపు సమయం ఇవ్వడం జరిగిందని అయినా కోరం పూర్తి కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్టు ప్రకటించారు.

### ఇల్లందు మున్సిపల్ అవిశ్వాస తీర్మానంపై కొనసాగుతున్న హైడ్రామా

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోవడం తో ఇల్లందు లో అంత టెంక్షన్ వాతావరణం నెలకొంది.ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై జరుగుతున్న అవిశ్వాస సమావేశానికి వస్తున్న అసమ్మతి కౌన్సిలర్లను కాంగ్రెస్ నేతలు అడ్డుకొని ప్రైవేట్ వాహనాల్లో వేరే చోటికి తరలిస్తున్న క్రమంలో అక్కడికి చేరుకున్న బీఅర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ పోలీసులతో వాదనకు దిగారు .హై కోర్టు ఉత్తులు కూడా పట్టించుకోకుండా అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలు వందల సఖ్యలలో చేరుకున్న కాంగ్రెస్ పార్టీ వారు ఎలా ఇక్కడికి వచ్చారని అమే మండిపడ్డారు. అసలు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆమె భర్త ఎందుకు వచ్చారు అంటూ కాంగ్రెస్ మహిళ కార్యకర్తలు వాదనకు దిగి గో బ్యాక్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారూ.ఉద్రిక్తంగా మరీనా సమావేశ స్థలం ఎండివో కార్యాలయ అద్దాలు ధ్వసం చేశారు. ప్రజాస్వామ్యానికి విఘూతం కలిగించేలా ఉందని, అవిశ్వాసం కోసం మున్సిపల్ కార్యాలయానికి వస్తున్న మూడో వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, 23 వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ ను కిడ్నాప్ చేసినట్లు టిఆర్ఎస్ నాయకులు ,కుటుంభ సభ్యులు ఆరోపిస్తు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎమ్మెల్యే కోరం కనకయ్య సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన సభ్యుడిని కిడ్నాప్ చేయడం జరిగిందని ఆరోపిస్తూ... దీనికి బాధ్యులైన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ పై కిడ్నాప్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుపై తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

- **చూడచక్కగా రిసోర్స్ హై స్కూల్ 8వ వార్షికోత్సవం**
- **ముఖ్య అతిథి ఎంఈఓ పోచయ్య ప్రసంగం**
- **ఆ స్కూల్లో చదివిన విద్యార్థులు తల్లిదండ్రులకు జ్ఞాపికలతో సన్మానం**
- **వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి**
- **కరస్పాండెంట్ వై.కరుణాకర్ రెడ్డి**




మంచిర్యాల బ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి5,(అక్షరం న్యూస్): విద్యార్థులకు చదువు నేర్పిస్తున్నా గురువులతోపాటు ఆ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యనభ్యసిస్తున్నా పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని మందమర్రి మండల ఎంఈఓ జాడి పోచయ్య అన్నారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల గద్దె రాగడి ప్రాంతంలోని రిసోర్స్ హై స్కూల్(ఆర్ హెచ్ ఎస్)యొక్క 8-వ వార్షికోత్సవం సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు.ఆ వార్షికోత్సవ కార్యక్రమంను పాఠశాల కరస్పాండెంట్ వై.కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోజు రాత్రి అట్టహాసంగా చేపట్టారు.ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎంఈఓ జాడి పోచయ్య,ఉపాధ్యాయులు నరేందర్,జిల్లా డిప్యూటీ డీఈవో చౌదరి,కౌన్సిలర్లు తిరుపతి,శ్రీలత సత్యం దంపతులు పాల్గొన్నారు.దాంతో ముందుగా జ్యోతి ప్రజ్వాలన చేసారు.ఆ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు.అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి చాలా విషయాలలో జాగ్రత్తలు పాటిస్తే ఆ విద్యార్థుల యొక్క భవిష్యత్తు సంబంధిత పిల్లల తల్లిదండ్రులు కోరుకున్న స్థాయిలో ఉంటుందని వివరించారు.కాగా ఆ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ క్యాటగిరిలలో స్థిరపడి ఇంకా చదువుకుంటున్న సంబంధిత విద్యార్థులను వాళ్ళ యొక్క తల్లిదండ్రులను ఆనాటి కార్యక్రమంలో వేదికపై ఆ విద్యార్థులకు జ్ఞాపికలు బహుకరించడంతోపాటు తల్లిదండ్రులను సైతం పాఠశాల యాజమాన్యం సత్కరించారు.అనంతరం పాఠశాల విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆ ప్రోగ్రాంకు విచ్చేసిన తల్లిదండ్రులు విద్యార్థులను ఆకర్షించాయి.ఆ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తల్లిదండ్రులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

- **:ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**
- **సత్ప్రవర్తన కలిగిన పౌరులతో కూడిన సమాజం సత్వర ప్రగతికి మూలం:**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
- **జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "డి-ఆడిక్షన్" ఏర్పాటు.**



రాజన్న సిరిసిల్ల/ఫిబ్రవరి-05(అక్షరం న్యూస్)

మాధకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్న వారిని సన్మార్గంలో నడిపించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని బస్తి దవాఖానలో ఆపరేషన్ విముక్తి పేరుతో "డి-ఆడిక్షన్"లి సెంటర్ కి శ్రీకారం చుట్టడం అభినందనీయమని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కొనియాడారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా రాష్టంలో పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.మాధకద్రవ్యాల నిర్మూలన కోసం మరియే ఇతర రాష్ట్రాలలో లేని విధంగా ప్రభుత్వం ఎంతో సాహసోపేత నిర్ణయంతో ముందుకు సాగుతుందని, .గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల నియంత్రణ అందరూ సామాజిక బాధ్యతగా భావించాలన్నారు.మాదక ద్రవ్యాల ప్రభావంతో యువత మత్తుకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, యువత పురోగతికి అవరోధంగా నిలుస్తున్న గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి ప్రతీ ఒక్కరు మాధకద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములు కావాలని,పిలుపునిచ్చారు మాధకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు అభినందనీయం అన్నారు.జిల్లాలో మత్తు పధార్థాల,గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖకు మావంతు సహాయ సహకారాలు అందిస్తాం అన్నారుఅనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ..సత్ప్రవర్తన కలిగిన పౌరులే రేపటి భవిష్యత్తు కి పునాది అని అలాంటి పౌరులు మాధకద్రవ్యాలకు బానిసలు కాకుండా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందిన్నారు. జిల్లాలో గంజాయి ,మాధకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడతో పాటుగా మాధకద్రవ్యాల వలన కలుగు అనార్ధాల గురించి జిల్లాలో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాడము .మాధకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించేందుకు ,డి-అడిక్షన్ సెంటర్ ఏర్పటు చేసి సైకలజిస్ట్,సైకియాట్రిస్ట్ డాక్టర్స్ తో కౌన్సెలింగ్ తో పాటుగా వైద్య సదుపాయాలు అందజేయడము జరుగుతున్నారు.డి-అడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కొరకు పేరు నమోదు ఇతర సమాచారం కోసం మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించాలని అన్నారు.గంజాయి, మత్తు పదార్థాలు కి సంబంధించిన సమాచారం మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సప్ నెంబర్ 6303 922 572 కి సమాచారం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి,ఇంచార్జ్ డి ఎం హెచ్ ఓ రజిత, చికోటి సంతోష్ (సూపరింటెండెంట్ ప్రభుత్వ ఆసుపత్రి సిరిసిల్ల, సైక్రియాటిస్టులు డా.ప్రవీణ్ కుమార్ , డా.సతీష్,కౌన్సిలర్ పూర్ణచందర్ సి.ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌ని సన్మానించిన ఎంపీటీసీ



కోహెడ/సిద్దిపేట,ఫిబ్రవరి 05(అక్షరం న్యూస్)

గత ఐదు సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసిన సర్పంచ్ కర్ర జయశ్రీ రవీందర్ లను ఎంపిటిసి కొంపల్లి స్వప్న శశిధర్ గ్రామపంచాయతీ ఆవరణంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు యం డి ఆరిఫ్, కడవ రాజు, పంచాయతీ కార్యదర్శి చంద్రం మరియు కర్ర మనోహర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిఖని బస్టాండ్ లో లయన్స్ క్లబ్ స్ఫూర్తి అన్నదానం



జ్యోతి నగర్ ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో లయన్ సుష్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని బస్టాండ్ ఏరియాలో సోమవారం అన్న ప్రసాద వితరణ చేశారు. సుమారు 200 మందికి అన్నదానం చేశారు రామగుండం లయన్స్ క్లబ్ వీల్స్ ఆన్ మీల్స్ వాహనంపై ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గోదావరిఖని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంధినేని గోపాలరావు ప్రకాష్ చౌడా పల్లెర్ల రవి కిరణ్ రమణారావు సంజీవరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ టి కే రోలర్ లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ మార్కండేయ కాలనీ కాకతీయ జూనియర్ కాలేజీ లొ సోమవారం రాత్రి నేషనల్ మీట్ తమిళనాడులో జరిగిన కాంపిటీషన్లో ఎస్ టి కే రూలర్స్ అకాడమీలో పాల్గొని విజయం సాధించి మెడల్స్ పొందిన విద్యార్థుల అభినందన సభ జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వ తన చేతుల మీదుగా బహుమతులు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్పోర్ట్స్ లో తల్లిదండ్రులు అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని అన్నారువాళ్ళ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరే విధంగా అందులో భాగంగా చదువులో స్పోర్ట్స్ లో ఎలాంటి సహాయ సహకారాలు కావాలంటే పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## నేత్రదాతకు సంస్మరణ సభ ఇద్దరు అందులకు సూపులు ప్రసాదించిన వ్యక్తికి వందనం



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన బాపు ఎల్లయ్య ఇటీవల మరణించగా నేత్రదాత బాపు ఎల్లయ్య 11వ రోజు సందర్భంగా నేత్రదాత స్వగృహంలో సంస్మరణ సభను సదాశయఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమానికి వచ్చిన బంధు మిత్రులకు అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన కల్పించారు,నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత బాపు ఎల్లయ్య సంస్మరణ సభకు అతిథులుగా వచ్చిన ఎం.పి.టి.సి కారెంగుల శ్రీనివాస్ మరియు..మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ,మాజీ సర్పంచ్ డాక్టర్ తాజ్ లా చేతుల మీదుగా నేత్రదాత కుటుంబ సభ్యులకు, జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో కొడుకు కోడలు తిరుపతి రమాదేవి కృష్ణమూర్తి శోభ కూతురు లక్ష్మీ శ్రీనివాస్ సదాశివ ఫౌండేషన్ మండల అధ్యక్షులు డాక్టర్ వేణు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లక్ష్యం..

- స్వయం ఉపాధి కల్పనకు రూ. 34 కోట్ల రుణాలు
- రికార్డుల నిర్వాహణకు ప్రత్యేక యాప్




హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమాఖ్య లక్ష్యం వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. మండలంలో మొత్తం 49 వివోలు ఉండగా 1054 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. భరతమాత మండల సమైక్య మొత్తం 5 క్లస్టర్ల లో విభజించబడి ఉంది. కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి, వంగర, గట్లనర్సింగాపూర్ క్లస్టర్ల ద్వారా మహిళ సంఘాలు లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మహిళ సాధికారత, అభివృద్ధి కోసం బ్యాంకు లింకేజీ నిమిత్తం మండల స్థాయిలో రూ.32 కోట్ల లక్ష్యం కాగా రూ. 34 కోట్లు రుణాలు అందించారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో రూ.32 కోట్ల టార్గెట్ ను 120 శాతం పూర్తి చేసి రూ.34 కోట్లు అప్పులు ఇచ్చారు. మండల వ్యాప్తంగా మొత్తం 25 డిఫాల్ట్ సంఘాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కి సంబంధించి సంఘాల నుండి 40 మందిని ఐడెంటిటీ చేశారు. దీని ద్వారా మహిళలకు ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రత్యేక అప్పులో ప్రభుత్వం ద్వారా 30 శాతం సబ్సిడీ ఉంటుంది. వ్యవసాయ పనిముట్ల నిమిత్తం గడ్డి చుట్టే మిషన్ ద్వారా ఇప్పటి వరకు భరతమాత మండల సమైక్యకు రూ.4,80,000 ఆదాయం గత సంవత్సరం సమకూరింది. భరతమాత మండల సమైక్యకు ఒక ట్రాక్టర్, గడ్డి చుట్టే మిషన్, కల్టివేటర్, రోటవేటర్, స్పేయర్,మక్కల మిషన్ లు ఉన్నాయి. భీమదేవరపల్లి మండల భరతమాత మండల సమైక్య గతంలో కేంద్ర,రాష్ట్ర అవార్డులను, పురస్కారాలను సైతం సొంతం చేసుకుంది.

### రికార్డుల నమోదు కోసం లోకోస్ యాప్-ఏపీఎం దేవానంద్



రికార్డుల నమోదు పారదర్శకంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా లోకోస్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటివరకు ఈ యాప్ లో 210 సంఘాల డేటాను నమోదు చేశారు. మహిళా సంఘాల ఇంటర్నల్ ఆడిటింగ్ ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నాము. లాస్ట్ టైం ఆగస్టులో ఇంటర్నల్ ఆడిటింగ్ చేశాము. స్వయం సహాయక సంఘాల పనితీరు పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటాము.

## బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్:

పార్లమెంట్ ఎన్నికలకు సన్నహాకాల్లో భాగంగా సోమవారం భాగంగా పెద్దపెల్లి నియోజకవర్గం స్థాయి బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ పెద్దపల్లిలోనీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

## ఉత్తమ సేవకురాలిగా గొలివాడ చంద్రకళ

### అవుట్ స్టాండింగ్ సోషల్ ఇంపాక్ట్ అవార్డు





జ్యోతి నగర్ ఫిబ్రవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆదర్శవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన గోలివాడ చంద్రకళ అవుట్ స్టాండింగ్ సోషల్ ఇంపాక్ట్ అవార్డుని ను అందుకున్నారు. మంచిర్యాలలోని నస్పూర్ లో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో, చంద్రకళను జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ(జేసీఐ) ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. గత కొన్ని సంవత్సరాలుగా చంద్రకళ పర్యావరణం మీద చేస్తున్న సేవలను గుర్తించి, అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డు గ్రహిత చంద్రకళను పలువురు అభినందించారు. గతంలో కూడా వివిధ అంశాలలో చంద్రకళ అనేక అవార్డులు సాధించారు.

## బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చుకున్న రకుల్

ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్: తన అందం, అభినయంతో టాలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించిన ఈ ఢిల్లీ భామ ప్రస్తుతం తన దృష్టిని అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. అయితే ఈ భామ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ క్రమంలో రకుల్ ప్రీత్ సింగ్ తన స్నేహితులకు బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది.థాయ్ లాండ్ వేడుకగా ఈ బ్యాచిలర్ పార్టీ జరుగగా.. ఈ పార్టీకి టాలీవుడ్ హీరోయిన్స్ ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్, మంచు లక్ష్మి తదితరులు హాజరయ్యారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 21న గోవాలోని ఓ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సమక్షంలో రకుల్ పెళ్లి గ్రాండ్‌గా జరుగనుంది. ఇదిలావుంటే.. రకుల్ ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది.

## గ్రామీ అవార్డులు గెల్చుకున్న భారతీయులు



### శంకర్ మహదేవన్, జాకీర్ హుస్సేన్‌లకు అవార్డులు

ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్:

సంగీత రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే 66వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాలకు చెందిన సినీ ప్రముఖులు తమ పాటలతో సందడి చేశారు. అంతర్జాతీయ వేదికపై జరిగిన ఈ వేడుకలో భారతీయ సంగీత కళాకారులు శంకర్ మహదేవన్ , జాకిర్ హుస్సేన్ విజయకేతనం ఎగురవేశారు. 'శక్తి' పేరుతో ఈ టీమ్ కంపోజ్ చేసిన 'దిస్ మూమెంట్' ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ అవార్డును సొంతం చేసుకుంది. జాన్ మెక్‌లాఫ్లిన్ (గిటార్), జాకిర్ హుస్సేన్ (తబలా), శంకర్ మహదేవన్(సింగర్), గణెళిశ్ రాజగోపాలన్ (వయోలిన్) ఇలా ప్రతిభ గల ఎనిమిది మంది 'శక్తి' బ్యాండ్ పేరుతో ఈ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది పోటీని ఎదుర్కొని 'శక్తి' టీమ్ విజేతగా నిలిచింది. వీరికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. అలాగే మిడ్ నైట్స్ ఆల్బమ్‌కు గానూ టేలర్ స్విఫ్ట్ ఆల్బమ్ ఆఫ్ ది ఈయర్ పురస్కారం అందుకున్నారు. శంకర్ మహదేవన్ మాట్లాడుతూ 'ప్రతి విషయంలో నాకు ఎంతో ప్రోత్సాహం అందించిన నా భార్యకు ఈ అవార్డును అంకితం చేస్తున్నాను. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా' అని తెలిపారు.

గ్రామీ - 2024 విజేతలు..

ఉత్తమ ర్యాప్ ఆల్బమ్ - మైఖేల్ (కిల్లర్ మైక్)
ఉత్తమ ఆఫ్రికన్ సంగీత ప్రదర్శన - టైలా (వాటర్)
ఉత్తమ రాక్ సాంగ్, ప్రదర్శన - బాయ్‌జెనియస్ (నాట్ స్టాం÷-రగ్ ఎనఫ్)
ఉత్తమ రాక్ ఆల్బమ్ - పారామోర్ (దిస్ ఇజ్ వై)
ఉత్తమ కామెడీ ఆల్బమ్ - దేవ్ చాపెల్ ( వాట్స్ ఇన్ ఏ నేమ్)
ఉత్తమ కంట్రీ సాంగ్, సోలో ప్రదర్శన - క్రిస్ స్టేప్లెటన్ (వైట్ హార్స్)
మ్యూజిక్ వీడియో - జోనథన్ ÷-లక్రైడ్ ఎమ్ కూపర్ (ఐయామ్ ఓన్లీ స్లీపింగ్)
గ్లోబల్ మ్యూజిక్ ప్రదర్శన - జాకిర్ హుస్సేన్, బెలా ఫెక్ (పష్తో)
గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ - శక్తి (దిస్ మూమెంట్)
ఉత్తమ క్లాసికల్ సోలో వోకల్ ఆల్బమ్ - జూలియా బూల్లక్, సోలోయిస్ట్ (వాకింగ్ ఇన్ ద డార్క్)

## ఎఫ్-2 కాంబోలో అనిల్ రావిపూడి కొత్త చిత్రం

**ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్:**

దర్శకుడు అనిల్ రావిపూడి మరోమారు తన పాత కాంబోనో రాబోతున్నాడు. బాలకృష్ణ తో 'భగవంత్ కేసరి' అనే విజయవంతమైన సినిమా చేసాడు. తరువాత అనిల్ రావిపూడి ఎవరితో చేస్తున్నాడనే విషయంపై ఇప్పుడు ఒక క్లారిటీ వచ్చింది. తన తదుపరి సినిమా వెంకటేష్ కథానాయకుడిగా చేస్తున్నాడు అని తెలిసింది. అయితే ఇందులో ఇంకొక కథానాయకుడిగా వరుణ్ తేజ్ కూడా నటిస్తున్నాడని అంటున్నారు. అయితే ఈ సినిమా మాత్రం 'ఎఫ్ 2' సినిమాకి సీక్వెల్ మాత్రం కాదంటున్నారు. ఎందుకంటే ఇంతకు ముందు వెంకటేష్, వరుణ్ తేజ్ ఇదే అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 2' అనే సినిమాలో నటించారు అది చాలా పెద్ద హిట్ అయిన విషయం కూడా తెలిసిందే. ఆ తరువాత ఆ సినిమాకి సీక్వెల్ గా 'ఎఫ్ 3' కూడా వచ్చింది కానీ, అది 'ఎఫ్ 2' అంత విజయవంతం కాలేదు. ఇప్పుడు మళ్ళీ వెంకటేష్, వరుణ్ తేజ్ అనగానే ఆ సినిమాలకి సీక్వెల్ గా ఉంటుంది అని అనుకుంటున్నారు, కానీ ఇది పూర్తిగా దానికి భిన్నమైన కథ అని తెలిసింది. అందుకే ఆ సినిమాకి ఇది సీక్వెల్ కాదు అని అంటున్నారు. ఈ సినిమాకి కూడా దిల్ రాజు నిర్మాత అనే తెలిసింది. వెంకటేష్ తాజా చిత్రం 'సైంధవ్' సంక్రాంతికి విడుదలైంది, బాక్స్ ఆఫీస్ దగ్గర డిజాస్టర్ కూడా అయిన విషయం తెలిసిందే. ఇంకో పక్క వరుణ్ తేజ్ కి కూడా ఈమధ్య కాలంలో సరైన హిట్ సినిమా లేదు. ఇప్పుడు ఈ ఇద్దరికీ అనిల్ రావిపూడి ఈ సినిమాతో ఒక మంచి విజయం అందిస్తాడని అనుకుంటున్నారు. ఈసారి సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో ని తీసుకుంటున్నట్టుగా సమాచారం.

## మాజీ ఎమ్మెల్యే రాజయ్యను కాంగ్రెస్ లో చేర్చుకోవద్దు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 5:** బీఆర్ఎస్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కాంగ్రెస్ లో కి చేర్చుకోవద్దని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోళ్ల రవితోపాటు జిల్లా నాయకుడు మేకల నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి గెలిచిన రాజయ్య తన స్వార్థం కోసం అప్పటి టీఆర్ఎస్ చేరి కాంగ్రెస్ కార్యకర్తలకు మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజయ్యకు అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ టికెట్ కూడా ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్లో తిరిగి చేరడానికి ప్రయత్నిస్తున్నడని, అక్కడ చెల్ల ఏ నిది ఇక్కడ ఆయన అవసరం లేదని మండల కాంగ్రెస్ నాయకులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.సింగపురం ఇందిర నాయకత్వంలో కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బలంగా ఉందని. అంగన్వాడీ కార్యకర్తల నియామకాల నుండి దళిత బంధు, బీసీ బంధు తదితర పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం అమాయక ప్రజల నుంచి లక్షలాది రూపాయల కమీషన్లు తీసుకున్న రాజయ్య వారి నుండి తప్పించుకోవడానికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ లో చేరడానికి నాన తంట పడుతున్నారని అన్నారు, వైద్యుడిగా ఉచిత సేవలు అందిస్తూ తన శేష జీవితాన్ని గడపడానికి కృషి చేయాలన్నారు సమావేశంలో బానోతు బిక్షపతి నాయక్, కావటి భాస్కర్, కొమురెల్లి, తోటకూరి రమేష్, గొల్లూరి పృథ్వి, జీడి కంటి రాజ్ కుమార్, లోనే రవి, కొలిపాక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న మాజీ తల్లాడ సర్పంచ్ సంధ్యారాణి దంపతులు...



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ దేవాలయంగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మలకు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి బ్రహ్మారెడ్డి దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. సత్తుపల్లిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల్లో విజయం సాధించటం పట్ల వారు మొక్కుకున్నారు.

ఈ సందర్భంగా ఆదివారం రాత్రి వారు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెమిరెడ్డి కృష్ణారెడ్డి, రెడ్డెం వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్కిశెట్టి కృష్ణయ్య కి నివాళులర్పించిన భానోత్ మదన్ లాల్...



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ తండ్రి అక్కిశెట్టి కృష్ణయ్య అనారోగ్యం తో ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ వైరా మాజీ శాసనసభ్యులు విప్పలమడక వెళ్ళి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.నివాళి అర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతరాములు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి,దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున రావు, మాదినేని ప్రసాద్,పారుపల్లి నాగం, మేడా రాంబాబు,ముత్తమాల విజయరాజు,అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, అక్కిశెట్టి మురళి, అప్పం సురేష్, దేవరాజు,మేడ శ్రీను, వెంకటరత్నం,ఎడ్లపల్లి అర్జున్ రావు,ఇరిగినేని జగ్గయ్య, డబ్బురి నరసింహారావు, తాండ్ర రాము,ఇమ్మడి అర్జున్ రావు,అక్కిశెట్టి వెంకయ్య, అక్కిశెట్టి కృష్ణారావు, తదితరులు ఉన్నారు,

## పలు అభివృద్ధి పనులకు సింకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని



**హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**హన్మకొండ 58 డివిజన్ వడ్డేపల్లి 100 ఫీట్ రోడ్ లో నేడు కోటి రూపాయల నిధులతో కాపు స్మశాన వాటిక, సిసి రోడ్డుకు కోటి రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసాడు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...15 సంవత్సరాల నుండి ఎక్కడి సమస్యలు అక్కడే అన్న విధంగా వడ్డేపల్లి గ్రామం ఉందని అన్నాడు. వడ్డేపల్లి వాసులకు జనరల్ స్మశాన వాటిక లేక ప్రజలు పడుతున్న అవస్థలు చూసి వడ్డేపల్లి చెరువు మత్తడికి దగ్గరలోనే స్మశాన వాటిక స్థల పరిశీలన చేయాలని అధికారులను కోరాడు. నేడు ఆ స్మశాన వాటికకు నిధులు కేటాయించి నిర్మాణ పనులకోసం శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నాడు.ఇటీ వలే మొన్నటి వర్షాలకు కొట్టుకు వచ్చిన దేక్కాకు వడ్డేపల్లి గోపాల్ పూర్ చెరువు, బంధం చెరువులో పాతుకు పోవడం వలన మత్స్య కారులు చాల ఇబ్బందులు పడుతున్నారని వారు ఏం.ఎల్.ఏ గారికి వినతి పత్రం ఇవ్వగా శాసన సభ్యులు వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చి వాటిని తొలగించడం జరిగిందని అన్నాడు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, డివిజన్ అద్యక్షుడు తాళ్ళపల్లి సుధాకర్, 60 డివిజన్ అద్యక్షుడు అనుకోటి పున్నం, తాళ్ళపల్లి రవీందర్, తాళ్ళపల్లి మేరీ, మిట్టపల్లి శంకర్, రవీందర్, మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్ల్ వడ్డేపల్లి గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత వందశాతంకు చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్
- ప్రత్యేక తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5(అక్షరం న్యూస్):** ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత 100% నికి చేరుకోవాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు.పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల సబ్జెక్టుల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే సబ్జెక్ట్ ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతిలో 123 మంది విద్యార్థులు చదువుతున్నారని, గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... పదో తరగతి ఫలితాలు గతేడాది కంటే మెరుగు ఉడాలన్నారు. పక్క ప్రణాళిక ప్రకారం చేసిన బోధన ను మిగిలిన 32 రోజుల పని దినాల్లో రివిజన్ చేయించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.గతేడాది కంటే ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. పరీక్షలకు ఇంకా 42 రోజుల సమయం ఉందని, అంతలోపు పాఠ్యాంశాలలో వెనుకబడిన విద్యార్థులను పాస్ అయ్యే స్థాయి కి తీసుకురావాలన్నారు. ఆంగ్లం, గణితంలో చురుగ్గా ఉన్న విద్యార్థులు మిగతా అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు సాధిస్తారని చెప్పారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రతిరోజు పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు.

ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశంపై శ్రద్ధ చూపాలన్నారు. పరీక్షల్లో చక్కని ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని



కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

## వైరా మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన మదన్‌లాల్...





**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** వైరా మండలంలో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ ఇన్చార్జ్ వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు ,కొండకుడిమ ,రెబ్బవరం గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా పలువురిని మదన్ లాల్ పరామర్శించారు.విప్పాలమడక గ్రామంలో ఇటీవల మరణించిన అక్కిశెట్టి క్రిష్ణాయ్య ఇంటికి వెళ్ళి క్రిష్ణాయ్య చిత్ర పటంకు నివాళి అర్పించారు.అనంతరం అయన కొడుకు ఆంధ్రజ్యోతి రిపోర్టరు అక్కిశెట్టి రవితేజ ను పరామర్శించారు.లింగన్న పాలెం గ్రామంలో వరలక్ష్మి దశ దిన కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించారు.గరికపాడు గ్రామంలో ఇటీవల కాలు సర్జరీ చేయించున్న సంగీతపు వెంకటేశ్వర్లు,కంటి ఆపరేషన్ చేయించుకున్నా బిల్ల నరసింహారావు ను పరామర్శించారు,గ్రామ మాజీ సర్పంచ్ ఎలిషా సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. రెబ్బవరం గ్రామంలో వల్లబి వెంకటేశ్వర్లు ఇటీవల మరణించారు ఆయన ఇంటికి వెళ్ళి వెంకటేశ్వర్లు చిత్ర పటంకు నివాళి అర్పించారు.కొండకుడిమ గ్రామంలో మెదుగు నవీన్ ఇంట్లో జరిగిన వివాహ వేడుక లో పాల్గొన్నా మదన్ లాల్ నూతన దంపతులను ఆశీర్వాదించారు.అనంతరం గ్రామంలో పుట్ట పుల్లయ్య,మెచర్ల సైదులు కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ,వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశా కమిటీ సభ్యులు కట్టి కృష్ణార్జున , వైరా బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మద్దెల రవి ,మాదినేని ప్రసాద్, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింగవరపు నరేష్ , మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్ గుజ్జర్లపూడి దేవరాజ్ ,ముత్తమల విజయ రాజు, పారుపల్లి నాగం,మేడ శ్రీను,అకుల రాజు, ధర్మపురి శ్రీనివాస్ రావు, దొంతేబొయన వెంకట నారాయణ,అక్కిశెట్టి వెంకటేశ్వర్లు,, కోప్పుల వెంకటేశ్వర్లు,కర్ని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొలానూర్ సమ్మక్క సారలమ్మ జాతర పనులు ముమ్మరం

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 05(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని కొలనూరు . గుట్టలో దాదాపు35 సంవత్సరాల క్రితం నుండి రంగా రంగా వైభవంగా రెండవ మేడారంగా పిలవబడే సమ్మక్క సారలమ్మ జాతరకు సర్వం సిద్ధం చేస్తున్నారు ఈ సందర్భంగా ఫిబ్రవరి 21 నుండి 23 వరకు జరిగే అమ్మవార్ల జాతర సందర్భంగా కొలనూరు గ్రామపంచాయతీ భవనంలో సోమవారం వివిధ దుకాణ సముదాయాలకు వేలంపాట నిర్వహించారు మద్యం కోళ్లు బోల్ పాలాలు బెల్లం కొబ్బరికాయలు వేలంపాట నిర్వహించగా ఆలయానికి వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయం ఆరు లక్షల పైసలు వచ్చినట్టు సమాచారం? అదేవిధంగా సమ్మక్క సారలమ్మ దర్శనానికి వివిధ గ్రామాల నుంచి కాదు వివిధ జిల్లాలను కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిలను దర్శించుకుంటారు భారీ సంఖ్యలో భక్తులు హాజరైన సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమే అని ఆరోపణలు ఉన్నాయి అదేవిధంగా ఈసారైనా భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని పలువురు భక్తులు కోరుకుంటున్నారు అదేవిధంగా జాతరకు వచ్చే భక్తులు స్నానాలు ఆచరించడం కోసం అలీ మాయ చెరువుకు జాతర సమీపంలో సీసీ ద్వారా మెట్లను మరమ్మతులు కనుక నిర్వహించినట్టయితే భక్తులకు సౌకర్యం కలుగుతుందని అంతకుముందు భక్తులు స్థానాల కోసం మెట్లు నిర్మించారు కానీ అవి పూర్తిగా శిథిలవస్థలో ఉన్నాయని అంతేకాకుండా జాతరకు సమీపంలో ఇలాంటి నిర్మాణాలు చేపడితే భక్తులు స్నానాలు ఆచరించడం సులువు అవుతుందని అదేవిధంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భారీ ఎత్తున జరిగే సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపానికి శాశ్వతమైన




రహదారులు నిర్మించాలని భారీ ఎత్తున ఆదాయం వచ్చిన సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమే అని విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా నాయకులు భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## స్ట్రాంగ్ రూమ్స్, ఈవిఎం, వి.వి ఫ్యాట్ గోదామును పరిశీలించిన కలెక్టర్







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్ :** పారదర్శకంగా ఈ.వి.ఎం. యంత్రాల ఎఫ్.ఎల్.సి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయ ప్రాంగణం, అలాగే లక్ష్మీ దేవిపల్లి మండలంలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్స్, ఈవిఎం, వి.వి ఫ్యాట్ గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫిబ్రవరి 5వ తేదీ నుండి 15 వ తేదీ వరకు వివిద రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ, సి సి కెమెరాల మధ్య ఎఫ్ ఎల్.సి ఫస్ట్ లెవెల్ చెక్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ.వి.ఎం. యంత్రాలను ఎఫ్.ఎల్.సి (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం లో ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం మన జిల్లాకు 1588 బ్యాలెట్ యూనిట్లు, 1424 కంట్రోల్ యూనిట్లు, 1683 వి.వి.ప్యాట్ యంత్రాలు కేటాయించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఈవిఎం పనితీరు ప్రక్రియను పరిశీలించడానికి మొదటి దశ పరిశీలన అత్యంత ముఖ్యమని చెప్పారు. పనితీరు పరిశీలించడం జరుగుతుందని, ఈ.వి.ఎం ఎఫ్.ఎల్.సి నిర్వహణపై ముందస్తుగా అన్ని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలకు సమాచారం అందించి ఆహ్వానించినట్లు కలెక్టర్ తెలిపారు. నేటి నుండి ఫిబ్రవరి 15 తేదీ వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ.వి.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ.వీ.ఎం యంత్రాల వినియోగంపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ.వీ.ఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్ లో వచ్చిన ఓట్లు వి.వి పాట్ స్లిప్పులతో పరిశీలిస్తామని అన్నారు. ఎక్కడైనా లోపాలుంటే అలాంటి ఈ వి ఎంలు ఎన్నికల సంగ మార్గదర్శకాల మేరకు వాపసు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు వివి ఫ్యాట్, ఈ వి ఎం గోదాములో ఈ.వి.ఎం యంత్రాలను, గోదాం సీల్, సిసి కెమెరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, ఈ.సి.ఐ.ఎల్.ఇంజనీర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు , ఎలక్షన్ సిబ్బంది నవీన్, అశోక్, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజను పరామర్శించిన మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం విప్పలమడక గ్రామం లో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ తండ్రి అక్కిశెట్టి కృష్ణయ్య అనారోగ్యం తో ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి విప్పలమడక కృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నివాళి అర్పించిన వారిలో ఎస్టీ సెల్ అధ్యక్షులు గూగులోతు రాము, కిలారి రమేష్, తాండ్ర రాము, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 5 :** మండలంలోని ఖిలాషాపురం గ్రామ మాజీ సర్పంచ్ దూడల యాదగిరి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందగా అయన మరణ వార్త తెలుసుకున్న స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఖిలాషా పురం గ్రామానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుని కుటుంబానికి అయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజే శారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ చెంచు రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ జిట్టే వీరస్వామి తదితరులు ఉన్నారు.

## షాపుల లైసెన్సులు తప్పక పొందాలి...

- నిర్లక్ష్యం వహిస్తే సీజ్ చేస్తాం...డిఎల్పిఓ గంగా భవాని...




**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్:** కేసముద్రం స్టేషన్ పరిధిలో లైసెన్సులు లేని షాపులు తప్పక లైసెన్స్ లు తీసుకోవాలని డిఎల్పిఓ గంగాభవాని షాపుల యజమానులను హెచ్చరించారు.సోమవారం నాడు కేసముద్రం స్టేషన్లో గల లైసెన్స్ లేని షాపులను ఆకస్మికంగా ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసముద్రం స్టేషన్ పరిధిలోని 98 షాపులకు నేటికి లైసెన్స్ లు లేవని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం షాపుల నిర్వాహకులు తప్పక లైసెన్సులు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా లైసెన్సులు తీసుకొని యెడల వారి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.గ్రామపంచాయతీ నుంచి నోటీసులు జారీచేసి చాలా రోజులవుతుందని,అయిన నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటి షాపు యజమానులపై కఠినమైన చర్యలు ఉండబోతాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్,ఈవో అశోక్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఉపాధి కూలీలకు అవగాహన..



**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇన్సూరెన్స్ పథకాలపై సోమవారం తల్లాడ మండలంలోని రంగం బంజరా గ్రామంలో ఉపాధి పనులు చేసుకుంటున్న కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైరా %ాదీశ్రీ% బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వాహకులు నాగరాజు నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ పథకాలను గురించి కూలీలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన ఇన్సూరెన్స్ లు కట్టుకోవాలని సూచించారు. వార్షిక ప్రీమియం 20 రూపాయలకే రెండు లక్షల ప్రమాద బీమా లభిస్తుందన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి సంవత్సరానికి 436 రూపాయలు చెల్లిస్తే దీనికి రెండు లక్షలు జీవిత బీమా ఉందన్నారు. అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన ద్వారాఅతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అధిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా పొదుపు బీమా సొమ్ము తర్వాత కుటుంబ సభ్యులకు లభిస్తుందనేది కూలీలకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఖమ్మంపాటి నాగేశ్వరరావు, బి. కృష్ణారెడ్డి, ఎస్ కె.ఆజల్ ఎం. నాగరాజు పాల్గొన్నారు.

## ఐదో డివిజన్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు కాంగ్రెస్ నాయకులు ఎండి రహీమ్ ఉమ్మెంతుల దేవేందర్ రెడ్డి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో ఎస్బిఐ నుంచి శాలపల్లి వరకు రోడ్డు మల్కాపూర్ రోడ్డు వెడల్పు వీధి దీపాలు తదితర అంశాలు ఉన్నాయి. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలోనే ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారనీ రహీం తెలిపారు.

# కేంద్రానికి రైతు బాగు పట్టదా?

- రైతులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్..
- గిట్టుబాటు ధర ఊసే లేదు..
- ప్రాజెక్టులు కేఆర్ఎంబికి అప్పగిస్తే చూస్తూ ఊరుకోం...
- అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ..
- విభజన హామీలు అమలు ఎక్కడ?
- లోక్‌సభ చర్చలో ఎంపీ నామ నాగేశ్వరరావు




**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్) న్యూఢిల్లీ :** బడ్జెట్‌లో ఏదో ఉంటదని ఊహిస్తే వ్యవసాయ రంగానికి, రైతులకు సర్వం మొండిచేయి చూపించారని బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నే, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాణం సందర్బంగా జరిగిన చర్చలో నామ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని అన్నారు. బడ్జెట్‌లో కనీస మద్దతు ధర అమలు గురించిన ప్రస్తావనే లేకపోవడం వల్ల అన్నదాతలు నిరాశ చెందారని అన్నారు. పి.ఎం. కిసాన్ సాయాన్ని రూ.6వేలు నుంచి 10 వేలకు పెంచుతారని ఊదరగొట్టారని, కానీ బడ్జెట్‌లో ఎక్కడా ఆ ఊసే ఎత్తకపోవడం రైతులపై వారికున్న ప్రేమ ఎటువంటిదో స్పష్టమవుతుందని అన్నారు. కానీ దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణాలో వ్యవసాయానికి , రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు పథకం ప్రవేశపెట్టి, ఎకరాకు రూ. 10వేల పంట పెట్టుబడి సాయం అందించిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘన చరిత్ర కేసీఆర్‌కే దక్కిందని పేర్కొన్నారు. 2022%--% 23 నాటికి దేశంలో రైతుల ఆదాయాన్ని డుబల్ చేస్తామని చెప్పారు.. కానీ బడ్జెట్‌లో ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు.కానీ తెలంగాణలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు మద్దతు ధర ఇచ్చి, రైతుల ఆదాయాన్ని కేసీఆర్ రెట్టింపు చేసిన చరిత్ర ఉందన్నారు.

**జిల్లాలో నవోదయ విద్యాలయం ఎక్కడ?**

విభజన హామిలు అమలు విషయంలో కేంద్రం తెలంగాణ పట్ల తీవ్ర వివక్షతనే ప్రదర్శిస్తూ వచ్చిందని, ఇంత వరకు చాలా హామిలు అమలుకు నోచుకోలేదని ఎంపీ నామ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో 33 జిల్లాలున్నాయని, జిల్లాకో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇంతవరకు కేవలం 9 మాత్రమే ఏర్పాటు చేశారని, మిగతా వాటి గురించి ఎన్నిసార్లు ప్రస్తావించినా, ఎంత పోరాడినా ఇంత వరకు ఎందుకు మంజూరు చేయాలేదో కేంద్రం సమాధానం చెప్పాలని నామ లోక్‌సభ సాక్షిగా నిలదీశారు. ఈ విషయంలో కేంద్రం మొండిగా వ్యవహరిస్తుందన్నారు.విభజన చట్టాన్ని తెచ్చి పదేళ్లు కావస్తున్నా నేటికీ చాలా హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. తెలంగాణకు సంబంధించి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, జిల్లాలో నవోదయ విద్యాలయం వంటి హామీల కోసం పెద్ద ఎత్తున పోరాడామన్నారు.

**ఆయిల్‌పామ్ కు మద్దతు ధర కల్పించాలి..**

దేశంలోనే అత్యధిక స్థాయిలో తెలంగాణలో ఆయిల్ పామ్ పంట సాగవుతుందని, ఆయిల్ పామ్‌రైతులకు కనీస మద్దతు ధర లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇండోనేషియా, మలేషియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున ఈ పంట సాగువుతుందని, కానీ తెలంగాణలో కేసీఆర్ సర్కార్ ఇచ్చిన సబ్సిడీలు, ప్రోత్సాహం వల్ల పెద్ద ఎత్తున ఈ పంట సాగువుతుందని, తన పార్లమెంట్ పరిధిలో కూడా భారీగా ఈ పంట ఉందని, కానీ మద్దతు ధర లేకపోవడం వల్ల ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.

**ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించే ప్రసక్తేలేదు..**

కృష్ణా నదిపై ఉన్న నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి సాగునీటి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల తెలంగాణ సమాజానికి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, ఈ విషయంలో పునరాలోచన చేయాల్సిందేనని నామ డిమాండ్ చేశారు.తెలంగాణ సమస్యను పరిష్కరించి,తగు చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రజల హక్కులుకు నష్టం కలిగించే ఏ అంశాన్ని అంగీకరించే ప్రసక్తేలేదని నామ స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం,కష్టం కలిగే ప్రమాదం ఏర్పడిందని, ఈ విషయంలో బీఆర్ఎస్ ముందుండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులు కాపాడేందుకు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ముందుకు పోతామని నామ లోక్‌సభలో ప్రకటించారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేసీఆర్ సర్కార్ 10 ఏళ్లలో చేసి, చూపించారని, వ్యవసాయాన్ని అగ్రగామిగా తీర్చి దిద్దారని అన్నారు. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, ఆదాయాలు కూడా గణనీయంగా పెరిగాయన్నారు, మిషన్ భగీరథ పెట్టి, ఇంటింటికి తాగునీటిని అందించారని, కేంద్రం అదే పథకాన్ని కాపీ కొట్టిందన్నారు. జీడీపీ విషయంలో దేశంలో పరిస్థితి అంత ఆశాజనకంగా లేదన్నారు.అభివృద్ధిలో చైనా మేటిగా ఉందన్నారు.

**10 ఏళ్ల పోరాట ఫలితమే గిరిజన యూనివర్శిటీ.**

విభజన చట్టంలో గిరిజన యూనివర్శిటీ గురించి ఉన్నా ఇంతకాలం ఇవ్వలేదని, 10 ఏళ్లుగా బీఆర్ఎస్ చేసిన పోరాటాల ఫలితంగా గిరిజన యూనివర్శిటీ ఏర్పాటవుతుందని అన్నారు.ఇది కేసీఆర్ సర్కార్ సాధించిన ఘన విజయమన్నారు. దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. జాతీయ రహదారుల అభివృద్ధికి కేసీఆర్ సర్కార్ ఎంతో కృషి చేసిందని పేర్కొంటూ తన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనా దేశాభివృద్ధికి మనమంతా సమైఖ్యంగా ముందుకు సాగుదామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# కేసముద్రం స్టేషన్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు...



**మహబూబాబాద్/కేసముద్రం/ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్:** కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భంగా ఐదు సంవత్సరాలు తమ గ్రామంలో చేసిన సేవలకు గుర్తింపుగా సోమవారం నాడు ఎస్ఆర్ లేపాక్షి విద్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ.. పదవీకాలం పూర్తయిన వార్డు సభ్యులు బాధపడకుండా ప్రజలలో ఉండి సేవ చేసి మళ్లీ ఎన్నికల బరిలో నిలిచి ఏదో ఒక పదవి బాధ్యతలను పొందాలన్నారు.మీ పదవి కాలంలో చేపట్టిన స్మశాన వాటిక,సేగ్రిగేషన్ షెడ్,డంపింగ్ యార్డ్,పల్లె ప్రకృతి వనం,క్రీడ ప్రాంగణం,సీసీ రోడ్లు మొదలగు పనులు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నజ్జు,బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముత్యాల శివ కుమార్,నల్లా కిరణ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు రేనికుంట్ల సుధాకర్,ఎండి రఫీ,రుద్ర శ్రీకాంత్,శ్రీను,బిర్రు వెంకన్న,భీమా నాయక్,వాంకడోత్ రవి,మిట్ట కడుపుల మహేందర్,భానోత్ దేవేందర్,మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- ఇది ఆటవిక చర్య..
- మహనీయులను అగౌరపరిచేలా వ్యవహరించడం దుర్మార్గం..
- విద్వేషాలు సృష్టించేందుకే ఈ ఘటన..
- ఘటనపై సీపీ కి ఫిర్యాదు చేసిన ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** ఖమ్మం కరుణగిరి ప్రాంతంలోని రాజీవ్ స్వగృహలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, చేతిని విరగ్గొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ కు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు కోరారు. ఈ ఘటన ఆటవిక చర్యను ప్రతిబింబిస్తున్నదని అన్నారు. తెలుగు జాతి ప్రజల గుండెల్లో కొలువై ఉన్న విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వ%శీ%సం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో ఎన్ టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేశాము...అందులో భాగంగా ఖమ్మం కరుణగిరి ప్రాంతం రాజీవ్ స్వగృహ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, చేతిని విరగ్గొట్టి, దుశ్చర్య కు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.ఈ ఘటన ఎన్టీఆర్ అభిమానులను తీవ్రంగా కలచి వేసిందన్నారు.ఈ ఘటన నందమూరి అభిమానులను , వారి మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు . ఇటువంటి దుశ్చర్యకు పాల్పడడం ఎంతో బాధాకరమని, విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించ డం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామన్నారు.ఇటువంటి దుష్టత్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ, గర్హిస్తున్నానని చెప్పారు. ఎన్ టీఆర్ విగ్రహాన్ని ధ్వ%శీ%సం చేసి, వికృతానందం పొందుతున్న అరాచక మూకల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విగ్రహాన్ని ధ్వ%శీ%సం చేసినంత మాత్రాన ప్రజల గుండెల నుంచి ఆ మహనీయుడిని తొలగించలేరని తెలిపారు.తెలుగు జాతి గౌరవాన్ని కాపాడి పునరుజ్జీవింప జేసిన నందమూరి తారకరామారావు మహా పురుషుడు..ఆయన విగ్రహాన్ని ధ్వ%శీ%సం చేయడమంటే యావత్ తెలుగు జాతిని అవమానించడమే అవుతుందని పేర్కొన్నారు. ఈ ఘటన నన్ను తీవ్రంగా బాధించిందని, జాతి మెచ్చిన మహనీయుల పట్ల అగౌరపరిచేలా వ్యవహరించడం దారుణమని చెప్పారు. 15వ లోక్ సభలో ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయం లో దశాబ్ద కాలం క్రితం ఖమ్మం లోని కరుణగిరి ప్రాంతం రాజీవ్ స్వగృహాలో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ది 01 - 07 -2012 ప్రారంభించానని, నాడు పార్లమెంటులో మహానుభావుడు అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పోరాటం చేసి సఫలీకృతున్ని అయ్యానన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల అన్న నందమూరి తారక రామారావు విగ్రహాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో కరుణగిరి రాజీవ్ స్వగృహ ప్రాంతంలో ప్రారంభించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడం జరిగిందని, సమాచారం తెలిసి తాను చాలా బాధ పడ్డానని చెప్పారు. ఈ విషయమై వెంటనే విచారణకు ఆదేశించి అట్టి ఘటనకు కారకులైన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ నామ, సీపీ ని కోరగా, వెంటనే సీరియస్ యాక్షన్ తీసికుంటానని చెప్పారు.

# మహిళా సాధికారత లక్ష్యం..




**-స్వయం ఉపాధి కల్పనకు రూ. 34 కోట్ల రుణాలు**
**- రికార్డుల నిర్వాహణకు ప్రత్యేక యాప్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భరతమాత మండల సమాఖ్య లక్ష్యం వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. మండలంలో మొత్తం 49 వివోలు ఉండగా 1054 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. భరతమాత మండల సమైక్య మొత్తం 5 క్లస్టర్ల లో విభజించబడి ఉంది. కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి, వంగర, గట్లనర్సింగాపూర్ క్లస్టర్ల ద్వారా మహిళ సంఘాలు లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మహిళ సాధికారత, అభివృద్ధి కోసం బ్యాంకు లింకేజీ నిమిత్తం మండల స్థాయిలో రూ.32 కోట్ల లక్ష్యం కాగా రూ. 34 కోట్లు రుణాలు అందించారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో రూ.32 కోట్ల టార్గెట్ ను 120 శాతం పూర్తి చేసి రూ.34 కోట్లు అప్పులు ఇచ్చారు. మండల వ్యాప్తంగా మొత్తం 25 డిఫాల్ట్ సంఘాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కి సంబంధించి సంఘాల నుండి 40 మందిని ఐడెంటిటీ చేశారు. దీని ద్వారా మహిళలకు ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రత్యేక అప్పులో ప్రభుత్వం ద్వారా 30 శాతం సబ్సిడీ ఉంటుంది. వ్యవసాయ పనిముట్ల నిమిత్తం గడ్డి చుట్టే మిషన్ ద్వారా ఇప్పటి వరకు భరతమాత మండల సమైక్యకు రూ.4,80,000 ఆదాయం గత సంవత్సరం సమకూరింది. భరతమాత మండల సమైక్యకు ఒక ట్రాక్టర్, గడ్డి చుట్టే మిషన్, కల్టివేటర్, రోటవేటర్, స్ప్రేయర్,మక్కల మిషన్ లు ఉన్నాయి. భీమదేవరపల్లి మండల భరతమాత మండల సమైక్య గతంలో కేంద్ర,రాష్ట్ర అవార్డులను, పురస్కారాలను సైతం సొంతం చేసుకుంది.

### రికార్డుల నమోదు కోసం లోకోస్ యాప్



రికార్డుల నమోదు పారదర్శకంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా లోకోస్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇప్పటివరకు ఈ యాప్ లో 210 సంఘాల డేటాను నమోదు చేశారు. మహిళా సంఘాల ఇంటర్నల్ ఆడిటింగ్ ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నాము. లాస్ట్ టైం ఆగస్టులో ఇంటర్నల్ ఆడిటింగ్ చేశాము. స్వయం సహాయక సంఘాల పనితీరు పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటాము. -ఏపీఎం దేవానంద్

# ప్రతి కార్మికుడు హక్కుల కోసం కదలాలి

**-దేశ వ్యాప్తంగా సమ్మె ను జయప్రదం చేయాలి.**
**- సిఐటియు జిల్లా కార్య దర్శి ఏ.జే రమేష్...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్** :దఫిబ్రవరి 16వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అన్ని రంగాల కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజే రమేష్ పిలుపునిచ్చారు . కొత్తగూడెం పట్టణంలో ఉన్న పెట్రోల్ బంక్, ఆటో, షాప్ ఎంప్లాయ్ తదితర కార్మికుల వద్ద సమ్మె విజయవంతం కోసం విస్తృతంగా ప్రచారం జరిగింది.. ఈ సందర్భంగా జరిగిన గ్రూపు మీటింగుల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని నాలుగు కోడ్ ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాల రద్దు వల్ల కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు లాభాలు సమకూర్చటం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక సంక్షేమంపై కార్మిక హక్కులపై దాడి చేస్తుందని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జరుగుతుందని తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు కర్షకుల హక్కుల పైన చేస్తున్న దాడి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న నిర్మాణ రంగానికి తగిన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. నిర్మాణరంగ కార్మికుల్లో సంక్షేమ పథకాల అమలుకు ఏర్పాటు చేయబడిన సంక్షేమ బోర్డులను కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిఐటియు పేర్కొన్నది. 1996 కేంద్ర చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం నిర్మాణంగా కార్మికులపై ఉందని గుర్తు చేశారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా మోటార్ సైకిల్ పంపిణీ చేపడతామని వాగ్దానం చేసి అమలు చేయలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మోటారు సైకిళ్ళు పంపిణీ పథకాన్ని ప్రారంభించాలని సిఐటియు డిమాండ్ చేసింది. వెల్ఫేర్ బోర్డులో ఉన్న డబ్బును కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొనాలని అన్నారు. అన్ని రంగాల కార్మికులు పని కేంద్రాలతో పాటు నివాస ప్రాంతాల్లో సైతం కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని పిలుపునచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మరియు వివిధ రకాల రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన..




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తల్లాడ ఏనుకూరు సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఆవుల అశోక్ సి వై పుల్లయ్య తదితరులను రౌడీషీటర్స్ అని ప్రకటిస్తూ అక్రమ కేసులు బనయించుటాన్ని అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు లాల్మియా పిలుపునిచ్చారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ప్రజలే ప్రాణంగా తమ ఉన్నతమైన చదువులు వదులుకొని సమ సమాజమే ధ్యేయంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ లో ఈ వ్యవస్థ మార్పు కోసం నిరంతరం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్నటువంటి నాయకులను కావాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ మాట్లాడటం చాలా దుర్మార్గం అయిందని దీనిని ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్నారుగూడెం గ్రామంలో అరెస్టు చేసిన నాయకుల్ని వెంటనే విడుదల చేయాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, నాయకులు జానీ, రాజరత్నం, పుల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల్ల సమస్యల పరిష్కారం నా బాధ్యత..

**- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** గ్రామాలలో పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం తన బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలులో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం పదవ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షుడు హసన్ అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల ప్రసంగిస్తూ గ్రామాలలో మంచి పేరు సంపాదించుకుంటున్న మైనార్టీ గ్రామీణ వైద్యులు తన గెలుపుకూ చేసిన సహాయ ,సహకారాలు మరువలేనివి అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం డిమాండ్లు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యుల సమస్యలకు అద్దం పడుతున్నాయన్నారు. వృత్తికి సంబంధించిన సమస్యలు ,గ్రామీణ వైద్యుల కార్యాలయాలకు స్థలాలు అంశంపై దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు అవసరాలకు సంఘాలకు సంఘ భవనాల అవసరం ఉంటుందని, ఒక రోజు ముందు హైదరాబాదుకు వస్తే సమస్యలు కొన్ని ఇతర మంత్రులకు చెందినవని, వాటిని అయా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు. తన పర్యటనలో మహాసభ కార్యక్రమం లేదని ,వెళుతూ మార్గమధ్యలో సభకు వచ్చానన్నారు. తన గెలుపులో భాగస్వాములైన మైనార్టీ గ్రామీణ వైద్యుల కు ఈ సందర్భంగా తన కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఆయన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ . హసన్ మాట్లాడుతూ తమ సంఘం ప్రధానంగా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని, ఇదే సమయంలో సంఘం బలోపేతం మే లక్ష్యంగా కార్యాచరణ పెట్టుకుంటామన్నారు. అన్నివేళలా గ్రామీణ వైద్యులకు అండదండలుగా ఉంటామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. జానీ మియా మాట్లాడుతూ తమ ఆర్ఎంపీల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు.మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా వెళు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ ( నేరడ) , సంఘం వ్యవస్థాపకులు షేక్ . నజిరుద్దీన్ , జిల్లా కోశాధికారి షేక్. బాబు సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్. ఖాసిం , షేక్. చాంద్ పాషా , జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ . అషా, ప్రచార కార్యదర్శులు షేక్. అమీర్ , షేక్ జానీ (శిరాంగిరి), కార్యదర్శులు షేక్. అబ్జల్ ,షేక్ .మస్తాన్ పా షా, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్ అహ్మద్ పాష , షేక్. వలి , షేక్ .షాజహాన్ , షేక్. నబి , షేక్. మన్సూర్ అలీ, మహిముధ్ , షేక్ . బాజీ , షేక్. రబ్బాని , షేక్. నబీ , ఈశాక్ , షాక్ పాషా , డివిజన్ అధ్యక్షుడు షేక్. జానీమియా , షేక్. రంజాన్ పా షా,షేక్. మౌలానా ,షేక్. అఖిల్ అహ్మద్ , షేక్ . పా షా , షేక్. అజిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరెడ్డిపల్లి సర్పంచ్‌కు ఘనంగా సన్మానం



**నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/ ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):** ఇటీవల పదవి విరమణ చేసిన మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సి వెంకట్ రెడ్డి కి వార్డు సభ్యుల కు సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా పలువురు గ్రామ పెద్దలు వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి తాను పదవి లో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి కి శక్తి వంచిన లేకుండా పని చేశారని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచెయ్యాలని ఆయన సూచించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత సింగిల్ విండో డైరెక్టర్ అచ్యుత రెడ్డి వార్డు సభ్యులు కృష్ణయ్య . కేశవులు కరుణాకర్ రాధా కృష్ణ జయమ్మ.బక్కమ్మ.లక్ష్మి.చిన్నమ్మ.లతో పాటు గ్రామ పెద్దలు శంకర్ గౌడ్ శేఖర్ శశికుమార్ రెడ్డి పురుషోత్తం గౌడ్ పర్వతాలు మాజీ ఎంపీటీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రంగంబంజర గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం..

**- పనులను పర్యవేక్షించిన సెక్రటరీ నాగేశ్వరరావు**



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామంలో సోమవారం జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ఖమ్మంపాటి నాగేశ్వరరావు పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గ్రామ సమీపంలోని పంట కాలవలను, కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. రైతులకు సాగునీరు అందించేలా వాటిని శుభ్రం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెక్రటరీ ఆ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ చేపడుతున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉపాధి కూలీల ద్వారా సాగునీరు సక్రమంగా పోయే విధంగా చెత్తాచెదారని తొలగిస్తున్నట్లు తెలిపారు. పనులను నేటి నుంచి గ్రామంలో కొనసాగించడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ డబ్ల్యూ ఎస్, ఫీల్డ్ అసిస్టెంట్,సూపర్వైజర్, అధికారులు షేక్.అఫ్జల్, బి.కృష్ణారెడ్డి, ఎం. నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్పాహారం పూర్వ విద్యార్థుల చేయూత



**ఖమ్మం/ తల్లాడ ఏన్కూర్ 5 (అక్షరంన్యూస్):** ఏన్కూరు:సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ అల్పాహారం ప్రతిరోజు అందివ్వడం కోసం ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 2005 - 2006 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది. ఇందు నిమిత్తము ఈ పూర్వ విద్యార్థులు మొత్తం 11500 రూపాయలు జడ్పీహెచ్ఎస్ ఏన్కూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సైదయ్య కి అందించారు. ఈ పూర్వ విద్యార్థుల నుండి ఈ నగదును పాఠశాలకు అందే విషయంలో బయాలజీ టీచర్ అయిన సాగి సుజాత ప్రత్యేకంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే సైదయ్య ,ఎస్ సుజాత ,ఇతర పాఠశాల సిబ్బంది అలాగే పూర్వ విద్యార్థులైన రమేష్, మోహన్, బాబా, మధు, రవి డీజే, రాము, శ్రీకాంత్, ప్రసాద్, శంకర్ ,రవి, బాలాజీ, నాగేంద్రబాబు, నజీమ్ పాషా వీరందరూ కలసి 11,500 అల్పాహారం కొరకు అందించడం జరిగింది విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## దొంగతనం కేసులో జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ఫెబ్రవరి 5/ అక్షరం లీగల్:** దొంగతనం కేసులో ఒక సంవత్సరం శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. సుచరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న భూక్య హేమ్లి 2023 ఏప్రిల్ 17న రాత్రి తన కుమారుడు సర్వారంలో నివసిస్తుండగా కుమారుడి ఇంటికి వెళ్లి తెల్లవారి ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో బీరువా తాళం పగలగొట్టి బంగారు కమ్మలు, బుట్టాలు, చెంప చారలు ఒక తులము, నల్లపూసల గొలుసు ఒక తులం మొత్తం రెండు తులాలు,50 వేల విలువ చేసే బంగారు ఆభరణాలు కనిపించలేదని చుంచుపల్లి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే.సుమన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కారేపల్లి మండలం మాధారం చెందిన పూనె%శీ% రాజు దొంగిలించాడని నిర్ధారించి అతని వద్ద బంగారు ఆభరణాలు రికవరీ చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. ఆరుగురు సాక్షులు విచారించిన అనంతరం పూణేం రాజు పై అభియోగము రుజువు కాగా,ఒక సంవత్సరము కారాగార శిక్ష విస్తూ తీర్పు చెప్పారు. ఏపీపిఓ విశ్వశాంతి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ హరి గోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ బానోతు రామకృష్ణ సహకరించారు.

## ములుకనూరు డెయిరీ కి ఐఎస్ఓ సర్టిఫికెట్ పొడిగింపు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 5 (అక్షరం న్యూస్):** ములుకనూరు మహిళ స్వకృషి డెయిరీ ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ ను మరోసారి పొడిగించారు. మహిళ పాడి రైతుల నుండి స్వచ్ఛమైన పాలను సేకరించి, పాల ఉత్పత్తులను తయారు చేసి వివిధ జిల్లాలకు అందించే ములుకనూరు మహిళా స్వకృషి డెయిరీ కి మొదటిసారి 2021 వ సంవత్సరంలో ఐఎస్ఓ దక్కింది. 2023 లో గడువు ముగిసింది. తాజాగా రెండవసారి 2024 వరకు పొడిగించినట్లు ఐ ఎస్ ఓ ఆడిటర్ అడపాల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఐఎస్ఓ సర్టిఫికెట్ ను డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధన శ్రీ కి అందించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ డెయిరీ లో పాల సేకరణ, ప్రాసెసింగ్, నాణ్యత, అమ్మకాలు అన్ని అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించినట్లు స్పష్టం చేశారు. డెయిరీ పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలు వారిని సంతృప్తి పరిచాయని తెలిపారు. ఈ సందర్భంగా డెయిరీ జనరల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాల నాణ్యతా ప్రమాణాలపై రాజీ పడకుండా సప్లై చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగు వితరణ...



**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 5( అక్షరంన్యూస్):** నిజమైన పేదవారికి సహాయం చేయాలి అనే ఆలోచనతో లయన్స్ క్లబ్ వైరా ముందుకెళుతుందని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. వైరా పాత బస్టాండ్ నందు రోడ్డు పక్కన నాలుగు చక్రాలు బండిపై కొబ్బరికాయలు అమ్ముకుంటూ ఎండ నుండి కాపాడుకోవడానికి సరైన సామాగ్రి, వసతి లేక ఇబ్బంది పడుతున్న వీధి వ్యాపారి సురభి మల్లేశ్వరరావు పరిస్థితి తెలుసుకొని వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధుసూదన్ రావు సహకారంతో ఎండ నుండి కాపాడుకునేందుకు వ్యాపారం కొనసాగించేందుకుగాను లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగు పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, కట్ల సురేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, రాయిపూడి వెంకటేష్, పెనుగొండ రిషి వర్ష తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలి

-ఎలాంటి లోన్ యాప్ లను వాడకూడదు
-బ్యాంకు అకౌంట్ వివరాలు ఓటిపిలు ఎవరికి చెప్పకూడదు
-కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై టి శ్రీనివాస్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి 5 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై టి శ్రీనివాస్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.? సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ వివరాల ఓటీపీలు ఎవరికి చెప్పకూడదు అని ఎలాంటి లోన్ యాప్ లను వాడకూడదని అన్నారు. అమ్మాయిల యొక్క ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల మార్ఫింగ్ న్యూడ్ వీడియో మరియు ఫోటోల కు బాధితులు అవుతారు అని అన్నారు.? ఆ విషయాల్లో తగు జాగ్రత్త లు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి శ్రీనివాస్ , హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుల్ అశోక్, కాలేజ్ ప్రిన్సిపల్ విశ్వప్రసాద్, లెక్చరర్స్ బాల రాజు, రమేష్, స్వప్న, రాము, అజ్గార్ హుస్సేన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లీం పట్ట భద్రులు దరఖాస్తు చేసుకోండి

- భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా
-నేటితో ముగియనున్న గడువు...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ఫిబ్రవరి 5/అక్షరం న్యూస్ :**వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల శాసన మండలికి జరుగనున్న ఎన్నికలలో ముస్లీం పట్ట భద్రులు తమ ఓటు కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 2020 నవంబర్ కు ముందు డిగ్రీ , తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవటానికి అర్హులని అన్నారు. ముస్లీంలు మంగళవారం ( ఫిబ్రవరి 6 ) సాయత్రం వరకు తమ డిగ్రీ సర్టిఫికెట్, ఓటర్ కార్డు, ఆదార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో %ష్ట్రజూం:/ఎవశీవశ్రీఖఅస్త్రుఱఖ.అఱఎ.అఅ% అనే వెబ్ సైట్ నందు ఆన్లైన్ చేసుకుని, సంబంధిత జిరాక్స్ పత్రాలపై గెజిటెడ్ అధికారి చేత అటెస్ట్ చేయించి తహశీల్దార్ లేదా ఆర్.డి.ఓ కార్యాలయంలో సమర్పించాలని, గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు కూడా ఈ సారి తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కొరకు 8520860785 లో సంప్రదించాలన్నారు.

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్..




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అవరణలో వున్న భరోసా సెంటర్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి,పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్, సిఐ అంజలి, ఎస్సై స్రవంతిరెడ్డి,భరోసా టీమ్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో నాలుగు వినతుల స్వీకరణ



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 04/ అక్షరం న్యూస్ :** ప్రజా వాణిలో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని వివరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న ధరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన మంత్రి తుమ్మల..





- ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 5( అక్షరంన్యూస్):** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని మంచి ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల స్థలం, వసతుల కల్పన లను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరగా ఉందని, నూతన కలెక్టరేట్ నిర్మాణం జరిగినందున, అప్పుడు పాత కలెక్టరేట్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రూ. 10 కోట్లతో పాత కలెక్టరేట్ కు రెన్నోవేషన్ పనులు, వసతుల కల్పన చేపట్టి, మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో రెండో సంవత్సరం మరో వంద మంది విద్యార్థులు రానున్నట్లు, వసతుల దృష్ట్యా భవిష్యత్ అవసరాలకు అనుకూలంగా ఉందా లేదా అధికారులు పరిశీలన చేయాలన్నారు. రూ. 108 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి వివిధ భవనాలు వస్తాయని, వాటన్నిటికి కావాల్సిన స్థలం, స్థలాన్ని ఎలా సర్దుబాటు చేయాలో ఆలోచన చేయాలన్నారు. భవిష్యత్తులో మంచి కళాశాలకు కావాల్సిన వసతులన్ని ఉండాలి కాబట్టి కలెక్టర్, వైద్య కళాశాల అధికారులు మాట్లాడి, రాబోయే తరాలకు అన్ని వసతులతో మంచి వైద్య కళాశాల అందించేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతులు జరుగుచున్నాయని, మరొకసారి క్రొత్త భవనాలకు స్థలాన్ని పరిశీలించి, తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాల కు సంబంధించి, అన్ని వివరాలు తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేసినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సి. సరిత, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, కళాశాల వివిధ విభాగాల అధికారులు డా. ఎల్. కిరణ్ కుమార్, డా. బి. బాబు రత్నాకర్, డా. రాథోడ్ వినాయక్, డా. ఎం. రాధిక, డా. బి. దివ్యదర్శిని, డా. డి. చండిప్రియ, డా. జి. కరిష్మ, ఆర్ఎంఓ లు డా. బి. అమర్ సింగ్, డా. బి. రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ లాడ్స్ నిధులు, వాడకంలో దిగులెందుకు?






- అసలు పెద్దపల్లికి ఎంపి ఉన్నారా?
- ఉంటే ఎంపి ల్యాడ్స్ నిధులతో అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలి.
-18వ లోక్ సభ జరగబోయే ఎన్నికలలో స్థనికేతరులు కాకుండా స్థానికులకు వివిధ రాజకీయ పార్టీలు ఎంపి టికెట్ కేటాయించాలి..
- మద్దెల దినేష్.

గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 5/ అక్షరం న్యూస్‌బీ రాష్ట్రంలోని లోక్‌సభ సభ్యుల (ఎంపీ)కు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 'ఎంపీలాడ్స్' నిధులు త్వరితగతిన వినియోగించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయని ఎంపీలు ఎప్పటికప్పుడు వీటిని వినియోగించుకోలేపోతున్నారని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ కరోనా కారణంగా గత ఏడాది ఏప్రిల్‌లో ఈ పథకాన్ని నిలిపివేసిన కేంద్రం, 2021-22 ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలం నుంచి 2025-26 వరకు పథకాన్ని కొనసాగించాలని గతంలోనే నిర్ణయించింది. అయితే రాష్ట్రం నుంచి 17వ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 17 మంది ఎంపీలు తమకు వచ్చిన తొలి ఏడాది నిధులనే పూర్తిగా వినియోగించుకోకపోవడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం 1993 నుంచి 'మెంబర్ ఆఫ్ పార్లమెంట్ లోకల్ ఏరియా డెవల్‌పమెంట్ స్కీమ్ (ఎంపీలాడ్స్)'ను అమలు చేస్తోంది. దీని కింద ప్రతి ఎంపీ ఏడాదికి రూ.5 కోట్ల విలువైన పనులను సిఫారసు చేయవచ్చు. అంటే ఒక్కో లోక్‌సభ సభ్యుడు ఐదేళ్లలో రూ.25 కోట్ల విలువైన పనులకు సిఫారసు చేయవచ్చు. రాష్ట్రంలోని 17 మంది ఎంపీలకు ఏడాదికి రూ.85 కోట్లు మంజూరవుతాయి. ఐదేళ్లలో రూ.425 కోట్లు వస్తాయి. ఈ నిధులతో సంబంధిత ఎంపీ తన నియోజకవర్గ పరిధిలోనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుంది. సామాజిక ఆస్తులను సృష్టించే అభివృద్ధి పనులను సిఫారసు చేయాల్సి ఉంటుందన్నారు. ఎడతెగని జాప్యంతో నిజానికి కొంతమంది ఎంపీలు సాధ్యమైనంత మేర అభివృద్ధి పనులకు సిఫారసు చేస్తున్నాకానీ, నిర్లక్ష్యం కారణంగా నిధుల వినియోగంలో పెద్ద తేడా కనిపిస్తోందని పనుల అంచనాలు, అనుమతులు, టెండర్లు, ప్రొసీడింగ్స్ వంటివి ఆటంకాలుగా పరిణమిస్తున్నాయి. దీనికి సింగిల్ విండో విధానమంటూ లేకపోవడంతో కార్యాలయాల్లో ఫైళ్లు, క్షేత్ర స్థాయిలో పనులు వేగంగా కదలడం లేదన్నారు. నోడల్ డిపార్ట్‌మెంట్లుగా వ్యవహరిస్తున్న కలెక్టరేట్లు పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదని ఎంపీలూ ఎప్పటికప్పుడు సమీక్షించడం లేదన్నారు. ఎంపీల కోటా కింద ఏటా రూ.5 కోట్లు బ్యాంకు ఖాతాల్లో పడిపోతాయని, ఎంపీల నుంచి ఫలానా పనికి సిఫారసు రాగానే దాని అంచనాలు తయారు చేయాలంటూ సంబంధిత శాఖలను కలెక్టరేట్ ఆదేశిస్తుందన్నారు. వారు అంచనాలు రూపొందించి కలెక్టరేట్‌కు పంపిస్తారని, మళ్లీ కలెక్టరేట్ నుంచి ఆ ఫైలు ఎంపీకి వెళుతుందని, అంచనాల మేరకు తన కోటా నుంచి నిధులు తీసుకోవాల్సిందిగా ఎంపీ సిఫారసు చేస్తారు. అది మళ్లీ సంబంధిత మునిసిపాలిటీ, పంచాయతీకి వెళుతుంది. వారు టెండర్లను ఆహ్వానించి పనులను అప్పగిస్తారు. కాంట్రాక్టర్లు సకాలంలో పని పూర్తి చేస్తే సరేసరి. లేదంటే ఏళ్లు గడిచిపోతాయి. ఇన్ని దశలు దాటుకుంటూ పనులు జరగాల్సి ఉన్నందున తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఇకా మన పెద్దపల్లి పార్లమెంటు విషయానికి వస్తె అసలు మనకు ఎంపి గారు ఉన్నరా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఉంటే ఏ రోజు కూడా ప్రజల మద్యలోకి రాడని కనీసం పార్లమెంట్ పరిధిలోని సమస్యలు పైన విన్నవిద్దమని ప్రజలు వినుతులునిద్దమన్న అయిన కనపడని పరిస్థితి ఫోను కూడా తీయని వ్యక్తిగా మిగిలిపోయారని, కేవలం వారి ప్రభుత్వం ఉన్నప్పుడు వారు ఎమ్మెల్యేలు మంత్రులు వారి అనుచరుల ఇండ్లకు కేవలం విందు, వినోదాలు, సమావేశాలకు మాత్రమే హాజరు అయ్యేదే తప్ప ప్రజల సమస్యలు ఏరోజు వారికి పట్టలేదని దినేష్ విమర్శించారు.

లోకల్ ఏరియా డెవల్‌పమెంట్ స్కీమ్ (ఎంపీలాడ్స్) పథకం కింద జరిగే పనులు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉంటాయని పథకం ప్రారంభం నుండి, పారిశుద్ధ్య సౌకర్యాల లభ్యత, విద్యుత్, రోడ్లు, తాగునీరు, ప్రజారోగ్యం, పబ్లిక్ లైబ్రరీ, ప్రాథమిక విద్య మరియు ఇతర కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలు మొదలైన అభివృద్ధి పనులుంటయాని మరి ఇలాంటి పనులు ఎక్కడ ఎక్కడ ఖర్చు చేశారో అయిన పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజవర్గలలో ఎంత వరకు అభివృద్ధి చేసారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఎంపిని ఇంతవరకు మేము ఎప్పుడు చూడలేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇలంటి ఎంపికి మరల టికెట్ ఇస్తే అభివృద్ధి వెనక్కి పోయినట్టే అని ఆరోపించారు.

ఇప్పటికైనా రెండు మూడు నెలలలో జరిగే 18వ లోక్ సభ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి ఎంపి టిక్కెట్ స్థానికేతరులు కాకుండా స్థానికులైన ఎంతమంది మేధావులు ఉన్నారని వారికి మాత్రమే టికెట్ కేటాయించాలని, వారసత్వ రాజకీయాలకు పార్టీలు చెక్ పెట్టాలని ప్రతిసారీ లోక్ సభ ఎన్నికలలో ఎక్కడివవారినో తీసుకురావడం పార్టీలకు ఆల్వటు గా మారిందని ఈసారైనా స్థానికులకు మాత్రమే ఇవ్వాలని రాజకీయ పార్టీలు ఆలోచన చేయాలని దినేష్ వివిధ పార్టీలను కోరారు.

# ఇవిఎం యంత్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 5 (అక్షరంన్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీలు (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ వద్ద ఇవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఇవిఎం ల సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 3794 బ్యాలెట్ యూనిట్లు,1920 కంట్రోల యూనిట్లు, 2263 వి.వి. ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇవిఎం ల ఎఫ్.ఎల్.సి. పై మూడు రోజుల క్రితమే అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. సోమవారం నుండి, ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 7.00 గంటల వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టబడునని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్,



ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, తహశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు పున్నయ్య, ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఫ్రాన్సిస్ , టిడిపి పార్టీ ప్రతినిధులు వాసిరెడ్డి రామనాధం, కె. కరుణాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



